RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,274 | పేజీలు -12 | గురువారం - 29 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

కేటీఆర్ పాస్‌పోర్ట్ వివాదం.. యథాతథ స్థితి కొనసాగించాలన్న హైకోర్టు

- ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు తాత్కాలిక ఊరట
- ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు కోర్టు నోటీసుల జారీ
- కేసు తదుపరి విచారణ నవంబర్ 6కు వాయిదా

29న ఢిల్లీలో నిర్వహించే కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలి

- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశం
- గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో తెలంగాణ ప్రతిష్ఠ ప్రపంచస్థాయిలో మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది
- అతిథులకు చాటిచెప్పే విధంగా హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రచార ఏర్పాట్లు చేయాలి
- క్లైమేట్ చేంజ్, ఏఐ రంగాలకు చెందిన ప్రపంచస్థాయి ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించాలి

హైదరాబాద్ : ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ఈ నెల 29న ఢిల్లీలో నిర్వహించే కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా మిగతా 2 లో

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా.. కొత్త తేదీలు ఇవే!

- ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ
- పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలలో మార్పులు
- నవంబర్ 3కి బదులుగా 5వ తేదీన పోలింగ్
- నవంబర్ 5కి బదులుగా 7వ తేదీన ఓట్ల లెక్కింపు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ)

టాటా గ్రూప్‌ను నాశనం చేస్తున్నారు: మోదీ, అమిత్ షాలపై రాహుల్ గాంధీ ఫైర్

టాటా గ్రూప్‌ను నేరపూరితంగా నాశనం చేస్తున్నారన్న రాహుల్ గాంధీ

మోదీ, అమిత్ షాలపై తీవ్ర విమర్శలు

భయంతోనే వ్యాపారవేత్తలు మౌనంగా ఉన్నారని ఆరోపణ

వెయ్యి కి.మీ. రేంజ్ మిస్సైళ్లు... శిక్షణ కోసం భారత్ వైపు జపాన్ చూపు

వెయ్యి కి.మీ. రేంజ్ మిస్సైళ్లు... శిక్షణ కోసం భారత్ వైపు జపాన్ చూపు

జపాన్ సైన్యానికి భారత్‌లో శిక్షణ ఇచ్చేందుకు యత్నాలు

ఉపరితలం నుంచి నౌకలను ఛేదించే క్షిపణులపై తర్ఫీదు

కర్ణాటక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ షాక్.. క్లీన్‌స్వీప్ చేసిన ఎన్డీయే

నాలుగు స్థానాలనూ కైవసం చేసుకున్న బీజేపీ-జేడీఎస్ కూటమి

బీజేపీకి మూడు, జేడీఎస్‌కు ఒక స్థానం..

బెంగళూరు టీచర్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ ఓటమి

సెక్రటేరియట్‌కు సీఎం చంద్రబాబు.. తుపాను పరిస్థితిపై సమీక్ష

- సెక్రటేరియట్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- అర్నబ్ తుపాను పరిస్థితిపై ఆర్టీజీఎస్‌లో సమీక్ష
- కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశం
- రవాణా వ్యవస్థను తక్షణం పునరుద్ధరించాలని సూచన
- మనమిత్ర యాప్ ద్వారా ఫిర్యాదుల త్వరితగతిన పరిష్కారం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయానికి చేరుకుని, 'అర్నబ్' తుపాన్ ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. 'రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ' (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి సీసీ కెమెరాల ద్వారా మిగతా 2 లో

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల జాబితాపై బండి సంజయ్ విమర్శలు

కరవు మండలాల జాబితా అశాస్త్రీయమన్న బండి సంజయ్

- కరీంనగర్ పార్లమెంట్ పరిధికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ
- 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా విస్మరించారని ఆగ్రహం

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కరవు మండలాల జాబితాపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ జాబితా అత్యంత మిగతా 2 లో

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు.. కీలక శాఖలకు కొత్త అధికారులు

- కీలక శాఖలకు కొత్త అధికారులను నియమించిన ప్రభుత్వం
- పంచాయతీరాజ్ శాఖకు నవీన్ మిట్టల్
- జీహెచ్ఎంసీ బాధ్యతలు సర్ఫరాజ్ అహ్మద్‌కు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

తాగునీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- నీటి నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దు
- రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి
- క్యూర్ ప్రాంత పరిధిలోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) వంద శాతం సామర్థ్యంతో పని చేసేలా చూడాలి
- భవన నిర్మాణంలో శుద్ధి చేసిన నీటినే వాడాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలి
- ఎస్టీపీల నిర్వహణకు సోలార్ విద్యుత్‌ను వినియోగించే అవకాశాలను పరిశీలించాలి

హైదరాబాద్: రాజధాని హైదరాబాద్ నగరంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. క్యూర్ పరిధిలో మంచినీటి సరఫరా, మిగతా 2 లో

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది: కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు ధ్వజం

- మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను దిగ్బంధించారన్న హరీశ్
- కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవడం చేతకాని ప్రభుత్వమని విమర్శ
- ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్న

హైదరాబాద్: మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి రంగిశెట్టి
www.localguidenews.com

కేటీఆర్ పాస్‌పోర్ట్ వివాదం..
యథాతథ స్థితి కొనసాగించాలన్న హైకోర్టు

హైదరాబాద్: ఫార్ములా ఈ రేస్ నిధుల మళ్లింపు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావుకు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయన పాస్‌పోర్ట్‌కు సంబంధించి జారీ అయిన నోటీసుల విషయంలో యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్ములా ఈ కేసులో విచారణ జరుపుతున్న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్ పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి (ఆర్‌పీవో) లేఖ రాసింది. ఏసీబీ అభ్యర్థన మేరకు పాస్‌పోర్ట్ అధికారులు కేటీఆర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను సవాలు చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, పాస్‌పోర్ట్ నోటీసుల ప్రక్రియలో యథాతథ స్థితిని పాటించాలని ఆదేశించింది. ప్రతివాదులుగా ఉన్న ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, వారి వాదనలను కౌంటర్ అఫిడవిట్ రూపంలో సమర్పించాలని సూచించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను నవంబర్ 6వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో కేటీఆర్ పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకునే ప్రక్రియకు ప్రస్తుతానికి అడ్డుకట్ట పడినట్లయింది.

కర్ణాటక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ షాక్..
క్లీన్‌స్వీప్ చేసిన ఎన్డీయే

కర్ణాటక: కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో నాలుగు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష బీజేపీ-జేడీఎస్ (ఎన్డీయే) కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఫలితాల్లో బీజేపీ మూడు స్థానాల్లో విజయం సాధించగా, దాని మిత్రపక్షమైన జేడీఎస్ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయింది. రాష్ట్రంలోని రెండు పట్టభద్రుల, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు అక్టోబర్ 23న పోలింగ్ జరిగింది. అక్టోబర్ 27న వెలువడిన తుది ఫలితాల్లో ఎన్డీయే కూటమి మొత్తం నాలుగు స్థానాలనూ గెలుచుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ నియోజకవర్గాల్లో 74 శాతం నుంచి 87 శాతం మధ్య మెరుగైన పోలింగ్ శాతం నమోదైంది. అందరి దృష్టిని ఆకర్షించిన బెంగళూరు టీచర్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ పుట్టన్న ఓటమి పాలయ్యారు. బీజేపీ మద్దతుతో బరిలోకి దిగిన జేడీఎస్ అభ్యర్థి ఏపీ రంగనాథ్, పుట్టన్నపై 908 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. రంగనాథ్‌కు 10,810 ఓట్లు రాగా, పుట్టన్నకు 9,902 ఓట్లు పోలయ్యాయి. మిగిలిన మూడు స్థానాలను బీజేపీ అభ్యర్థులు గెలుచుకున్నారు. నార్త్-ఈస్ట్ టీచర్స్ స్థానం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ శశిల్ జి.నమోషి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. సౌత్-ఈస్ట్ గ్రాడ్యుయేట్స్ నుంచి కేఎం సురేశ్, వెస్ట్ గ్రాడ్యుయేట్స్ స్థానం నుంచి ఎస్వీ సంకనూర్ విజయం సాధించారు. ఈ ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతకు నిదర్శనమని ఎన్డీయే కూటమి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ మెజారిటీపై ఎలాంటి ప్రభావం చూపవని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సెక్రటేరియట్‌కు సీఎం చంద్రబాబు..
తుపాను పరిస్థితిపై సమీక్ష

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయానికి చేరుకుని, 'అర్నబ్' తుపాన్ ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. 'రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ' (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి సీసీ కెమెరాల ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులను ఆయన నేరుగా పరిశీలించారు. తుపాను గమనం, ప్రస్తుత పరిస్థితి, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల గురించి ఆర్టీజీఎస్ అధికారులు ముఖ్యమంత్రికి సమగ్రంగా వివరించారు. తుపాను కారణంగా పలుచోట్ల చెట్లు కూలిపోయిన నేపథ్యంలో ఎక్కడైనా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయా అని సీఎం ఆరా తీశారు. జాతీయ రహదారులతో పాటు ఇతర మార్గాల్లో విరిగిపడిన చెట్లను తక్షణమే తొలగించి, రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. తుపాను హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి ఆర్టీజీఎస్ ద్వారా నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ ముఖ్యమంత్రికి తెలిపారు. అదేవిధంగా ప్రజల నుంచి 'మనమిత్ర' యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను సంబంధిత అధికారులకు చేరవేసి, సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్: రాజధాని హైదరాబాద్ నగరంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. క్యూర్ పరిధిలో మంచినీటి సరఫరా, ఎస్టీపీల నిర్మాణం, ట్రీటెడ్ వాటర్ వినియోగంపై ఎంసీఆర్‌హెచ్ ఆర్డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్యూర్ ప్రాంత పరిధిలోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) వంద శాతం సామర్థ్యంతో పని చేసేలా చూడాలని ఆదేశించారు. సెక్రటేరియట్‌తో పాటు సీఎంఓ, అవుటర్ రింగ్, మెట్రో రైల్, ఇతర శాఖల కార్యాలయాల్లో పచ్చదనం నిర్వహణ కోసం, ఇతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చూడాలని తెలిపారు. పబ్లిక్ పార్కులు, రోడ్ల శుభ్రతకు కూడా ట్రీటెడ్ వాటర్‌నే వాడాలన్నారు. భవన నిర్మాణంలో శుద్ధి చేసిన నీటినే వాడాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రైవేట్ ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని, డేటా సెంటర్లకూ శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ఎస్టీపీల నిర్వహణకు సోలార్ విద్యుత్‌ను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని రెడ్కో ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎస్టీపీల్లో నీటి శుద్ధికి అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలు పాటించాలని చెప్పారు. నీటి నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దన్నారు. ప్రతి నీటిశుద్ధి కేంద్రం వద్ద ప్రత్యేక అధికారిని నియమించాలని, అన్ని ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కేంద్రాల పనితీరును ఎప్పటికప్పుడు హైడ్రా పర్యవేక్షించాలని చెప్పారు. ట్రీటెడ్ వాటర్ సరఫరా చేసే ట్యాంకర్లను ట్రాక్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఈ నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ట్రీటెడ్ వాటర్ కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టీపీల నిర్వహణ, ట్రీటెడ్ వాటర్ వినియోగానికి సంబంధించి నవంబర్ 1 నుంచి ఆదేశాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ప్రస్తుతం 26 ఎస్టీపీల్లో ట్రీటెడ్ వాటర్‌ను గ్రీన్ ట్యాంకర్స్ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు జలమండలి అధికారులు వివరించారు. వినియోగదారుల నుంచి కేవలం రవాణా రుసుం మాత్రమే వసూలు చేస్తున్నామని, నీటిని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

29న ఢిల్లీలో నిర్వహించే కర్టెన్ రైజర్
కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

హైదరాబాద్ : ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి ఈ నెల 29న ఢిల్లీలో నిర్వహించే కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామిక పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలతో సమావేశాలు, రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్ ఈవెంట్లపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణతో తెలంగాణ ప్రతిష్ఠ ప్రపంచస్థాయిలో మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని, నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. నవంబర్ మొదటి వారంలోగా ప్రణాళికలను ఖరారు చేసుకుని పలు దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే సీఈఓలు, ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెక్నాలజీ, ఫార్మా, ఏరోస్పేస్ తదితర రంగాల్లో గొప్ప విజయాలు సాధించిన వివిధ రంగాల ప్రముఖులు, అతిథులకు చాటిచెప్పే విధంగా హైదరాబాద్ నగరవ్యాప్తంగా ప్రచార ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలో పలు చోట్ల డ్రోన్ ఆధారిత ప్రచారం చేపట్టాలన్నారు. క్లైమేట్ చేంజ్, ఏఐ రంగాలకు చెందిన ప్రపంచస్థాయి ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించాలని చెప్పారు. AVGC (యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్) రంగానికి సంబంధించి ప్రత్యేకంగా చేస్తున్న ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్ ఆవరణలో డిజైన్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం డిజైన్లకు ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. బతుకమ్మ పండుగ గురించి అతిథులు తెలుసుకునేలా ప్రత్యేకంగా డిజైన్లు, ఏర్పాట్లపై అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అర్నబ్ తుపానుతో ఇప్పటికే కుండపోత..
ఏపీకి మరో 7 రోజుల పాటు భారీ వర్ష సూచన

అమరావతి: అర్నబ్ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో కుండపోత వానలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రానికి మరో ఏడు రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం, కోస్తాంధ్ర, యానాంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి తీర ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉందని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. మరోవైపు, రాయలసీమలో రాబోయే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

వైసీపీ ఓటు బ్యాంక్ ఇంకా తగ్గాలి.. రాష్ట్రం బాగుపడాలంటే అదే మార్గం

అమరావతి: రాష్ట్రంలో వైసీపీ ఓటు బ్యాంకు ఇప్పటికే గణనీయంగా తగ్గిపోయిందని, రాష్ట్రం బాగుపడాలంటే ఆ ఓటు బ్యాంకు మరింత తగ్గాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన కోసమే ఎన్డీఏ కూటమి శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన 45 వేల మంది ముఖ్య నేతలు, కార్యకర్తలతో బుధవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ ఓటు బ్యాంకు పతనం రాష్ట్ర ప్రగతికి సూచికగా మారాలని ఆకాంక్షించారు. గొడ్డలి పార్టీ చతికిల పడిందని, ఆ పార్టీ అధినేత ఒక తీవ్రవాదిలా "హిట్ అండ్ రన్" తరహా రాజకీయాలు చేస్తున్నారని, బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని రాష్ట్రంపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఆయన ధ్వంసంతా ప్రజల సంక్షేమంపై కాకుండా, ఆస్తులు కూడబెట్టుకోవడంపైనే ఉందని విమర్శించారు. గొడ్డలి పార్టీ గతంలో చేసిన అరాచకాలు, అకృత్యాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత కూటమి కార్యకర్తలపై ఉందని దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలను అడ్డుకోవడానికి ఏకంగా 62 పిటిషన్లు వేసి సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, న్యాయస్థానం కూడా వారి కుట్రలను తిరస్కరించిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు "సుపరిపాలన" అనే నినాదాన్ని విశ్వసించి ఎన్డీఏ కూటమికి చరిత్రాత్మక విజయాన్ని అందించారని చంద్రబాబు అన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కేవలం 28 నెలల కాలంలోనే తమ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నిర్వహించడం, పేదలకు ఇళ్ల పట్టాలు, రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించడం, గుంతలు లేని రోడ్ల నిర్మాణం వంటి పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. గత ప్రభుత్వం బటన్లు నొక్కడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టలేదని ఎద్దేవా చేశారు. క్యాలెండర్ ప్రకారం సంక్షేమ ఫలాలను అందిస్తుండటంతో ప్రజల్లో ప్రభుత్వం పట్ల పూర్తి సంతృప్తి ఉందని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఐక్యత అత్యంత కీలకమని చంద్రబాబు ఉద్ఘాటించారు. మూడు పార్టీలు ఉన్నప్పుడు కొన్ని చిన్న చిన్న సమస్యలు సహజమని, అయితే రాష్ట్ర ప్రయోజనాల కోసం వాటిని అధిగమించాలని సూచించారు. పార్టీ అధినేతలు చర్చించి ఖరారు చేసిన అభ్యర్థుల విజయానికే అందరూ కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. ఎవరైనా రెబల్స్‌గా, స్వతంత్రులుగా పోటీలో నిలవడం కూటమి ధర్మానికి పూర్తిగా విరుద్ధమని, అలాంటి చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. టికెట్లు ఆశించి భంగపడిన వారికి భవిష్యత్తులో నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అర్నబ్ తుపాను రూపంలో రాష్ట్రం ఒక విపత్తును ఎదుర్కొంటోందని, ఈ పరిస్థితిని కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలిపారు. ఒకవైపు తుపాను సహాయక చర్యలను సమీక్షిస్తూనే, మరోవైపు పార్టీ వ్యవహారాలకు, ఎన్నికల వ్యూహాలకు సమయం కేటాయిస్తున్నట్లు చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ బలంగా ఉందని, ఇప్పుడు స్థానిక సంస్థలను కూడా గెలుచుకుని "ట్రిపుల్ ఇంజిన్ సర్కార్" ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు.. ఇలా అన్నీ కైవసం చేసుకుని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్ల శాతాన్ని సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. సమయం తక్కువగా ఉన్నందున అత్యంత చురుగ్గా పనిచేసి కూటమి అభ్యర్థుల గెలుపును ఖరారు చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

తుపాను ప్రభావం తగ్గే వరకు క్షేత్ర స్థాయి విధుల్లోనే ఉండాలి

అమరావతి: అర్నబ్ తీవ్ర తుపాను తీరం దాటిన నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం మొత్తం మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులు క్షేత్ర స్థాయిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బాపట్ల నుంచి శ్రీకాకుళం వరకు తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం మధ్యాహ్నం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని ఆదేశించారు. ముఖ్యంగా తుపాను తీరం దాటిన డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది పరిసరాలు, కాకినాడ జిల్లా తీర ప్రాంతాలపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. తన నియోజకవర్గమైన పిఠాపురం పరిస్థితిపై కూడా ఆరా తీశారు. ఉప్పాడ తీరంలో దెబ్బతిన్న రహదారి, కూలిపోయిన ఇళ్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. "ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. సహాయక చర్యలను మరింత పకడ్బందీగా చేపట్టాలి. తుపాను ప్రభావం తగ్గాక పంట నష్టం అంచనాలను అత్యంత పారదర్శకంగా నమోదు చేయాలి. చెరువుల గట్లు, వాగులు, వంకల్లో వరద ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలి" అని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

గంటకు 140 కి.మీ. వేగంతో గాలుల బీభత్సం

ఈ సమీక్ష సందర్భంగా, అధికారులు తుపాను పరిస్థితిని ఉప ముఖ్యమంత్రికి వివరించారు. యానాంకు దక్షిణంగా అర్ధరాత్రి 1:20 గంటలకు ప్రారంభమైన తీరం దాటే ప్రక్రియ ఉదయం వరకు కొనసాగిందని తెలిపారు.

ఈ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయని, గరిష్ఠంగా గంటకు 140 కిలోమీటర్ల వేగాన్ని కూడా తాకాయని పేర్కొన్నారు. బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ గాలుల విధ్వంసం అధికంగా ఉందని అధికారులు నివేదించారు. భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో అనేక ప్రాంతాల్లో రాకపోకలు, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయాయని వివరించారు. గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, పోలవరం ఏజెన్సీ ప్రాంతాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నట్లు తెలిపారు. ఒక్క తూర్పు గోదావరి జిల్లాలోనే 93 రహదారులు దెబ్బతినగా, 736 చెట్లు నేలకొరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. గాలుల తీవ్రత తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో రోడ్లపై కూలిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వంటి పనులు తక్షణమే ప్రారంభించామని కలెక్టర్లు తెలిపారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉన్నారని, జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల ద్వారా సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వాయిదా.. కొత్త తేదీలు ఇవే!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగాల్సిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికలు వాయిదా పడ్డాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌తో పాటు ఓట్ల లెక్కింపు తేదీలను కూడా రెండు రోజుల పాటు వెనక్కి జరిపింది. వివరాల్లోకి వెళితే, గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3వ తేదీన జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది. అయితే, తాజా నిర్ణయంతో పోలింగ్ తేదీని నవంబర్ 5వ తేదీకి మార్చారు. అదేవిధంగా, నవంబర్ 5న చేపట్టాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మార్పులకు గల కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించనప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద, ముందుగా ప్రకటించిన తేదీలతో పోలిస్తే పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు రెండూ రెండు రోజుల ఆలస్యంగా జరగనున్నాయి. ఈ మార్పులను అభ్యర్థులు, అధికారులు, ప్రజలు గమనించాలని ఎన్నికల సంఘం సూచించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లను కొత్త తేదీలకు అనుగుణంగా అధికారులు సవరించుకుంటున్నారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది
కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు ధ్వజం

హైదరాబాద్: మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేశారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. హైదరాబాద్‌లోని వాలంతరిలో మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డిలను పోలీసులు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో గృహ నిర్బంధం చేశారు. తెల్లవారుజాము నుంచే వారి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ ఘటనపై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. "కరవుతో రైతులు అల్లాడుతుంటే ఆదుకోవడం చేతకాని ప్రభుత్వం, రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతోంది" అని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన ముసుగులో జరుగుతున్న దోపిడీ యత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అరెస్టులను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్నందుకే తమను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. గృహనిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

ఏపీని వణికిస్తున్న అర్నబ్ తుపాను..
వేర్వేరు ఘటనల్లో 7 మంది మృతి

అమరావతి: ఏపీలో అర్నబ్ తుపాను విషాదాన్ని మిగిల్చింది. తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో చోటుచేసుకున్న వేర్వేరు ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే, విశాఖపట్నంలో రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మరణించారు. పాత గోశాల సమీపంలో విద్యుత్ స్తంభం కూలి ఒకరు మృతి చెందగా, సింహాచలం బాలాజీనగర్‌లో బిందు అనే వివాహిత ప్రాణాలు కోల్పోయారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోనూ ఇద్దరు మృత్యువాత పడ్డారు. చర్చి వద్ద చెట్టు విరిగిపడటంతో చొక్కా కిశోర్ (45), బొండాడవారి వీధిలో కరెంట్ స్తంభం పడటంతో రాంబాబు (34) దుర్మరణం చెందారు. ఇక, కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదికర ప్రకాశ్ పురంలో ఓ వృద్ధురాలు మరణించారు. పెను గాలులకు గుడిసె కూ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

అమర పోలీసు వీరులకు ఘన నివాళి:

వికారాబాద్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో బృహత్ రక్తదాన శిబిరం

లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో : సమాజ రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమర పోలీసు వీరుల స్మృత్యర్థం వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బృహత్ రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లో బుధవారం ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. "త్యాగమూర్తులను స్మరించుకుందాం – అమర పోలీసు వీరులకు నివాళులర్పిద్దాం" అనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని విద్యార్థులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు మరియు యువత విశేషంగా పాల్గొన్నారు. పోలీసుల త్యాగాలు అమూల్యమైనవి: ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గారి నేతృత్వంలో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... "విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు అమూల్యమైనవి. వారి స్మరణార్థం రక్తదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం" అని తెలిపారు. ప్రాణాపాయంలో ఉన్నవారికి సమయానికి రక్తం అందించడం ద్వారా మరొకరికి పునర్జన్మ ఇచ్చినట్లవుతుందని ఆమె పేర్కొన్నారు.

విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల విశేష భాగస్వామ్యం ఈ శిబిరంలో వికారాబాద్‌లోని పలు ఆసుపత్రులకు చెందిన వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొని రక్తసేకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. అలాగే జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువకులు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సాహంగా రక్తదానం చేశారు. ప్రజల నుండి విశేష స్పందనసమాజ శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ, అలాగే కార్యక్రమ జయప్రదానికి సహకరించిన వైద్యులను, స్వచ్ఛంద సంస్థలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గారు రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందచేసి ప్రత్యేకంగా అభినందించి, ధన్యవాదాలు తెలిపారు.

దుబాయ్ వ్యాపార పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్న ఎస్ఎల్ఎన్ గ్రూప్ ప్రతినిధులు

జాలిగం రాకేష్, చైర్మన్ కిరణ్మయికి విమానాశ్రయంలో ఘన స్వాగతం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి) : ఎస్ఎల్ఎన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాకేష్, గ్రూప్ చైర్మన్ కిరణ్మయి దుబాయ్ వ్యాపార పర్యటనను విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ విమానాశ్రయంలో ఎస్ఎల్ఎన్ గ్రూప్ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు.ఖాళీ స్థలాలు, నిర్మాణ రంగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్ఎల్ఎన్ గ్రూప్ భవిష్యత్తులో మరిన్ని వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవడం, సంస్థ అభివృద్ధికి కొత్త మార్గాలను అన్వేషించడం లక్ష్యంగా ఈ దుబాయ్ పర్యటన చేపట్టినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ పర్యటన ద్వారా కొత్త అవకాశాలకు మార్గం సుగమం కావడంతో పాటు సంస్థ బృందానికి అంతర్జాతీయ వ్యాపార రంగంలో మరింత అనుభవం లభించిందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధిలో బృంద సభ్యుల కృషి, సమష్టి భాగస్వామ్యం కీలకమని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎల్ఎన్ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ, సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు భవిష్యత్తులో ఇలాంటి వ్యాపార పర్యటనలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటూ సంస్థ పురోగతికి కృషి చేయాలని పేర్కొన్నారు.సమష్టి కృషితో విజయాలే లక్ష్యంగా..ఎస్ఎల్ఎన్ గ్రూప్ బృందం ఐకమత్య, పరస్పర సహకారంతో మరిన్ని విజయాలు సాధించాలని సభ్యులు ఆకాంక్షించారు. దుబాయ్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన జాలిగం రాకేష్, కిరణ్మయికి శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

అసువులు బాసిన పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం

సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 28 (లోకల్ గైడ్) : విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి అన్నారు. బుధవారం సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు, పొత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పోలీసులు సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సైకిల్ ర్యాలీను తెలంగాణ చౌరస్తా నుండి డీసీపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నిత్యం విధి నిర్వహణలో ఉండి ప్రజలకు సేవలను అందిస్తున్న పోలీసులు పలు సందర్భాల్లో అశువులు బాయడం బాధాకరమని పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు. అనంతరం ర్యాలీ తాసిల్ కార్యాలయం, సివిల్ ఆస్పత్రి, శివాలయం, పాత జెండా, పోలీస్ స్టేషన్, రాజీవ్ రహదారి నుండి పూసాల ఎక్స్ రోడ్ నుండి వివేకానంద స్కూల్ వరకు చేరిన ర్యాలీ అనంతరం తిరిగి తెలంగాణ చౌరస్తా కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రకుమార్, మధుకర్ , గట్ల సుధాకర్ , సర్కిల్ పరిధిలోని పోలీస్ లతోపాటు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సుల్తానాబాద్ మండల పాత్రికేయులు, క్రీడాకారులు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సబ్బితం మాజీ సర్పంచు వార్డు సభ్యులు

అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ లో చేరికలు

కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 28 (లోకల్ గైడ్) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చుంచు సదయ్య (మాజీ సర్పంచ్), మదాసి శ్రీనివాస్ (మాజీ ఉపసర్పంచ్), చుంచు చిన్న పెద్దులు (మాజీ ఉపసర్పంచ్), పులిపాక మనోజ రాజయ్య (వార్డు సభ్యులు), ఇండ్ల నాగతేజశ్విని -రమేష్ (వార్డు సభ్యులు), గుమ్మడి రాజేంద్ర ప్రసాద్ (వార్డు సభ్యులు), ఆకుల సతీష్ కుమార్ (వార్డు సభ్యులు), చెప్పాల రాజేశం (మాజీ వార్డు సభ్యులు),పేరుక పోచాలు (కాపు సంఘం అధ్యక్షులు), చుంచు సారయ్య, చుంచు సంపత్ ను పలువురు వార్డు సభ్యులు, నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో సబ్బితం గ్రామ సర్పంచ్,పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్ లు సింగిల్ విండో చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో భరోసా:

ప్రకటనలు కాదు.. ఫలితాలే ప్రామాణికం

కొనుగోలు లక్ష్యాలు, కేంద్రాల ఏర్పాటుతో సరిపోదు.. తూకం, చెల్లింపులు, బోనస్ వివరాలపై రోజువారీ లెక్కలే కీలకం

సంపాదకీయం: వనం రామకృష్ణ

వానాకాలం పంట మార్కెట్‌లోకి వస్తున్న తరుణంలో రైతులు ఎదురుచూస్తున్నది స్పష్టమైన సమాధానం కోసం. తమ ధాన్యాన్ని ఎప్పుడు తూకం వేస్తారు? విక్రయించిన పంటకు డబ్బులు ఎప్పటికి అందుతాయి? కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, లక్ష్యాల ప్రకటనలతో ప్రభుత్వ బాధ్యత ముగియదు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించినప్పుడే ఆ ఏర్పాట్లకు విలువ ఉంటుంది. కొనుగోళ్లలో ప్రభుత్వ పనితీరును అంచనా వేయడానికి ప్రకటనలు ప్రాతిపదిక కాకూడదు. రైతులకు వాస్తవంగా అందిన ప్రయోజనాలే కొలమానం కావాలి.ప్రస్తుత సీజన్‌లో 57.70 లక్షల ఎకరాల్లో 119.57 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఇందులో 65 లక్షల టన్నుల సేకరణను ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. సన్న ధాన్యం 45 లక్షల టన్నులు, దొడ్డు ధాన్యం 20 లక్షల టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 8,283 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వీటిలో 3,180 ఐకేపీ కేంద్రాలు, 4,372 పీఏసీఎస్ కేంద్రాలు, 731 ఇతర కేంద్రాలు ఉన్నాయి. గోదాములు, హమాలీలు, రవాణా వ్యవస్థల మధ్య సమన్వయానికి ప్రత్యేక వ్యూహం రూపొందించడం, నకిలీ కొనుగోలు షీట్లపై చర్యలు తీసుకుంటామని ప్రకటించడం సానుకూల పరిణామాలు. అయినప్పటికీ, రైతు కేంద్రానికి వెళ్లిన తర్వాత ధాన్యం తూకం వేయకపోతే ఈ ఏర్పాట్ల వల్ల ప్రయోజనం ఏముంటుంది?

గత అనుభవాలను విస్మరించరాదు

గత సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 71 లక్షల టన్నుల ధాన్యం సేకరించినట్లు నివేదికలు వెల్లడించాయి. సన్న ధాన్యం విక్రయించిన 7.49 లక్షల మంది రైతుల్లో 99.25 శాతం మందికి రూ.1,939.58 కోట్ల బోనస్ చెల్లించినట్లు సమాచారం. మరో రూ.14.62 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నట్లు అప్పటి నివేదికలు పేర్కొన్నాయి. ఈ వివరాలు భారీ స్థాయిలో కొనుగోళ్లు నిర్వహించే సామర్థ్యం ప్రభుత్వ యంత్రాంగానికి ఉందని సూచిస్తున్నాయి. అదే సమయంలో, మొత్తం రాష్ట్రస్థాయి విజయాల మధ్య కొంతమంది రైతులు ఎదుర్కొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరాన్ని కూడా తెలియజేస్తున్నాయి. ఈ ఏడాది యాసంగి సీజన్‌లో నల్గొండ జిల్లా మోత్కూరులో రైతులు కాంటాల కోసం సుమారు 20 రోజులు ఎదురుచూశారని వార్తలు వచ్చాయి. తగిన సంఖ్యలో తూకం యంత్రాలు లేకపోవడంతో కొనుగోళ్లు ఆలస్యమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు కథనాలు పేర్కొన్నాయి. ఈ పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఎంత ధాన్యం కొనుగోలు చేశారన్నది ఒక ముఖ్యమైన గణాంకం. అదే సమయంలో, ఒక్కో కేంద్రంలో రైతు ఎన్ని రోజులు వేచి ఉండాల్సి వచ్చిందన్నదీ అంతే ప్రాధాన్యమైన అంశం. ఈ రెండు వివరాలను కలిపి పరిశీలించినప్పుడే కొనుగోలు వ్యవస్థ పనితీరు స్పష్టమవుతుంది.

బోనస్ అర్హతపై సందేహాలకు సమాధానాలేవి

2026--27 సీజన్‌కు సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,441, గ్రేడ్-ఏ రకానికి రూ.2,461 కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొనబడింది. తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న రకాలకే క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ వర్తిస్తుందని వార్తలు వెల్లడించాయి. గతంలో ఎక్కువ రకాల ధాన్యానికి బోనస్ లభిస్తుందని భావించిన నేపథ్యంలో, అర్హతను పరిమితం చేయడంపై కొందరు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు కథనాలు పేర్కొన్నాయి.

ఈ విషయంలో ప్రభుత్వం పలు అంశాలపై స్పష్టత ఇవ్వాలి. ఏడు సన్న రకాలను ఎంపిక చేయడానికి అనుసరించిన ప్రమాణాలేమిటి? విత్తనాల కొనుగోలు వివరాలు నమోదు కాకపోతే రైతు బోనస్‌కు అనర్హుడవుతాడా? ఫార్మర్ ఐడీ, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాల్లో సాంకేతిక తప్పులు ఉంటే వాటిని సరిచేసుకోవడానికి ఎంత గడువు ఇస్తారు? బోనస్ తిరస్కరణకు గురైన రైతు ఎవరిని సంప్రదించాలి? ఈ ప్రశ్నలకు ముందుగానే సమాధానాలు ఇవ్వకపోతే, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో రూపొందించిన నిబంధనలే కొత్త ఇబ్బందులకు కారణమయ్యే అవకాశం ఉంది. అక్రమాలను అరికట్టడం అవసరమే. అయితే ఆ ప్రక్రియలో నిజమైన రైతుకు అన్యాయం జరగకూడదు. ఇందుకోసం ప్రతి మండలంలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. దరఖాస్తుల పురోగతిని తెలుసుకునే సదుపాయం కల్పించాలి. ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థతోపాటు, నిర్ణయాలను సవాలు చేసే అప్పీల్ అవకాశాన్ని కూడా అందుబాటులోకి తీసుకురావాలి.

మార్కెట్ ధరకు అనుగుణంగా కొనుగోళ్లలో సమతూకం

మెదక్ జిల్లాలో కొన్ని రకాల సన్న ధాన్యానికి వ్యాపారులు క్వింటాల్‌కు రూ.3,300 నుంచి రూ.3,500 వరకు చెల్లిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ ధర, గ్రేడ్-ఏ కనీస మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ కలిపిన రూ.2,961 కంటే ఎక్కువ. అయితే ఇలాంటి ధరలు అన్ని జిల్లాల్లో, అన్ని రకాల ధాన్యానికి లభిస్తాయని నిర్ధారించలేం. మార్కెట్ ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ధాన్యం నాణ్యత, రకం, స్థానిక డిమాండ్ కూడా ధరను నిర్ణయిస్తాయి. ప్రైవేటు వ్యాపారులు ఎక్కువ ధర ఇస్తున్నప్పుడు రైతులు తమకు అనుకూలమైన మార్గాన్ని ఎంచుకునే అవకాశం ఉండాలి. మార్కెట్ ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు నమ్మదగిన ప్రత్యామ్నాయంగా నిలవాలి. ఇందుకు తేమ పరీక్షల్లో పారదర్శకత, నాణ్యత నిర్ధారణలో న్యాయబద్ధత, కచ్చితమైన తూకం, సకాలంలో చెల్లింపులు తప్పనిసరి. ఏదైనా కారణంతో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే, తిరస్కరణకు గల కారణాలను రైతుకు ఖితపూర్వకంగా తెలియజేయాలి.

కొనుగోలుతోనే ప్రభుత్వ బాధ్యత ముగియదు

ధాన్యం సేకరణ పూర్తయిన తర్వాత కూడా పర్యవేక్షణ కొనసాగాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్ణీత సమయంలో మిల్లులకు తరలించాలి. మిల్లింగ్ పూర్తయ్యాక బియ్యం నిల్వలు, ప్రభుత్వానికి తిరిగి అందించాల్సిన పరిమాణం, పంపిణీ వివరాలను నిరంతరం సమీక్షించాలి. బఫర్ నిల్వలు, భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే సరఫరాలపై అంచనాలను వెల్లడించేటప్పుడు వాటి తేదీ, పరిధి, అధికారిక ఆధారాలను స్పష్టంగా పేర్కొనాలి. నిల్వలు సరిపోతున్నాయని ప్రకటించడంతో సరిపెట్టకూడదు. ప్రస్తుతం ఉన్న నిల్వలు ఎంత? పంపిణీ అవసరాలు ఎంత? మిల్లుల నుంచి ఇంకా ఎంత బియ్యం రావాలి? వంటి వివరాలను క్రమం తప్పకుండా ప్రజలకు అందించాలి. బియ్యం ధరలు పెరుగుతున్నాయన్న లేదా కృత్రిమ కొరత ఏర్పడుతోందన్న ఆందోళనలు ఉన్నప్పుడు నిల్వల వివరాలను పారదర్శకంగా వెల్లడించడం మరింత ముఖ్యం. అయితే ఆధారాలు లేకుండా కొరత ఉందని, అక్రమంగా నిల్వలు చేస్తున్నారని ఆరోపించడం సరికాదు. ప్రభుత్వ గణాంకాలు, మార్కెట్ ధరలు, సరఫరా వివరాలను సమగ్రంగా పరిశీలించినప్పుడే వాస్తవ పరిస్థితిపై స్పష్టత వస్తుంది.

కేంద్రం, రాష్ట్రం కొనుగోలు లక్ష్యాల్లో తేడా ఎందుకు?

2026--27 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ ధాన్యం కొనుగోలు లక్ష్యాలకు సంబంధించి కేంద్రం, రాష్ట్రం ప్రకటించిన గణాంకాల్లో వ్యత్యాసం ఉన్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. కేంద్ర లక్ష్యం 57 లక్షల టన్నులుగా, రాష్ట్ర లక్ష్యం 65 లక్షల టన్నులుగా వెల్లడైంది. ఈ రెండు లక్ష్యాల మధ్య తేడాకు కారణమేమిటో ప్రభుత్వం వివరించాలి. రాష్ట్రం అదనంగా కొనుగోలు చేయాలని భావిస్తున్న ఎనిమిది లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించి ఆర్థిక వనరులు, నిల్వ సామర్థ్యం, మిల్లింగ్ ఏర్పాట్లు ఏమిటి? కేంద్రం నుంచి సేకరణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? ఈ ప్రక్రియలో రాష్ట్రం భరించాల్సిన వ్యయం ఎంత? వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు లక్ష్యాల పరిమితుల పేరుతో పదిలేయకూడదు. అదే సమయంలో, సేకరించనున్న పరిమాణానికి తగిన నిధులు, గోదాములు, రవాణా సదుపాయాలు, మిల్లింగ్ సామర్థ్యాన్ని ముందుగానే సిద్ధం చేసుకోవాలి.

చెల్లింపుల గడువుపై అధికారిక ప్రకటన అవసరం

ధాన్యం విక్రయించిన తర్వాత రైతులు పెట్టుబడుల ఖర్చులు, అప్పుల చెల్లింపులు, తదుపరి పంట సాగు అవసరాలను సమకూర్చుకోవాలి. ఈ నేపథ్యంలో చెల్లింపుల్లో జాప్యం వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. గతంలో రెండు మూడు రోజుల్లోనే చెల్లింపులు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన సమాచారం ఉన్నప్పటికీ, ప్రస్తుత సీజన్‌కు వర్తించే అధికారిక గడువును స్పష్టంగా నిర్ధారించాలి. చెల్లింపు గడువును ఏ తేదీ నుంచి లెక్కిస్తారు బోనస్ చెల్లింపులకు కూడా ఇదే గడువు వర్తిస్తుందా? నిర్ణీత సమయంలో బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కాకపోతే రైతు ఎవరిని సంప్రదించాలి ఈ వివరాలను ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రదర్శించాలి.

రోజువారీ గణాంకాలతోనే పనితీరు వెల్లడి

అక్టోబర్ 15 నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, కొన్ని ప్రాంతాల్లో అంతకుముందే కేంద్రాలు ప్రారంభమైనట్లు వార్తలు వచ్చాయి. అయితే అక్టోబర్ 27 నాటికి జిల్లాలవారీగా కొనుగోళ్లు, ధాన్యం తరలింపు, చెల్లింపులు, బోనస్ పంపిణీకి సంబంధించిన సమగ్ర, ధ్రువీకరించిన గణాంకాలు అందుబాటులో ఉన్నాయా లేదా అన్నది స్పష్టం కావాలి. నిర్ధారణ కాని సంఖ్యలను ప్రచురించడం కంటే, అధికారిక సమాచారం అందుబాటులో లేదని స్పష్టంగా పేర్కొనడమే బాధ్యతాయుతమైన జర్నలిజం.ప్రభుత్వం ప్రతిరోజూ జిల్లాలవారీ బులెటిన్‌ను విడుదల చేయాలి. కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, కేంద్రాలకు వచ్చిన రైతుల సంఖ్య, తూకం కోసం వేచి ఉన్నవారి వివరాలు, మిల్లులకు తరలించిన ధాన్యం, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులు, బోనస్ అందుకున్న రైతుల సంఖ్య అందులో ఉండాలి. ప్రతి కొనుగోలు కేంద్రంలో తగినన్ని కాంటాలు, టోకెన్ విధానం, వర్షం నుంచి ధాన్యాన్ని రక్షించే టార్పాలిన్లు, తాగునీరు, ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించాలి. ఫార్మర్ ఐడీ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామస్థాయిలో సహాయం అందించాలి. బోనస్ తిరస్కరణపై అప్పీల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. మిల్లింగ్, నిల్వలు, సరఫరాలపై కూడా క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలి. రైతు భరోసా కల్పించడమంటే కొనుగోలు కేంద్రాల సంఖ్యను ప్రకటించడం మాత్రమే కాదు. పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు విక్రయించే అవకాశం కల్పించడం, తూకం కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితిని నివారించడం, అర్హత ఉన్న బోనస్‌ను అందించడం, విక్రయించిన పంటకు నిర్ణీత గడువులో డబ్బులు చెల్లించడం ముఖ్యం. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంత పెద్దవైనా, చివరి రైతుకు వాటి ప్రయోజనం అందనప్పుడు ఆ లక్ష్యాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేవు.ప్రభుత్వ ప్రకటనలు దాని సంకల్పాన్ని తెలియజేస్తాయి. పారదర్శకమైన గణాంకాలు పనితీరుకు నిదర్శనంగా నిలుస్తాయి. రైతు బ్యాంకు ఖాతాలో నిర్ణీత సమయంలో జమయ్యే సొమ్మే ప్రభుత్వ భరోసాకు అసలైన సాక్ష్యం.

వనం రామకృష్ణ,
మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.

త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రవికుమార్.

క్రీడాకారుల ప్రోత్సాహమే లక్ష్యం..

క్రీడలు అంటే ప్రాణం....

క్రీడాకారుల అభివృద్ధే ధ్యేయం...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : క్రీడల అభివృద్ధికి,క్రీడాకారుల ప్రోత్సాహానికి నిరంతరం కృషి చేసే వ్యక్తిగా గుర్తింపు పొందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పులాల రవికుమార్ తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈనెల 25న హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశానికి వివిధ జిల్లాల నుండి హాజరైన జిల్లా అసోసియేషన్ల అధ్యక్ష,కార్యదర్శులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పోలీస్ శాఖలో బాధ్యతలు నిర్వహించిన అనుభవంతో పాటు క్రీడల పట్ల ఆయనకు ఉన్న మక్కువ,క్రీడాకారుల పట్ల చూపే ఆదరణ ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి.

క్రీడాకారులకు ఎల్లప్పుడు అండగా...

క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం,వారికి తగిన ప్రోత్సాహం అందించడం ఎంతో ముఖ్యమని రవికుమార్ భావిస్తుంటారు.ప్రతిభ ఉన్నప్పటికీ సరైన అవకాశాలు,ఆర్థిక సహకారం,మార్గదర్శకత్వం లేక వెనుకబడిపోతున్న క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఆయన నిర్విరామంగా కృషి చేస్తున్నారు.క్రీడాకారులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకొని,వారికి అండగా నిలుస్తు,పోటీల్లో రాణించేలా ప్రోత్సహించడం ద్వారా క్రీడా రంగానికి మరింత సేవ చేయాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

క్రీడలు అంటే ఎంతో ఇష్టం....

క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కావని,శారీరక దృఢత్వం,మానసిక ప్రశాంతత,క్రమశిక్షణ,పట్టుదల,నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప సాధనాలని క్రీడాభిమానులు పేర్కొంటున్నారు.ముఖ్యంగా యువత చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని,గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తు లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావచ్చనే సందేశం ఆయన ఆలోచనలతో ప్రతిబింబిస్తున్నాయి.

త్రో బాల్ అభివృద్ధే లక్ష్యం..

తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవికుమార్ ఎంపిక కావడంతో రాష్ట్రంలో త్రోబాల్ క్రీడకు మరింత ప్రోత్సాహం లభిస్తుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశాలు కల్పించడం,శిక్షణ శిబిరాలను నిర్వహించడం,జిల్లా స్థాయి నుండి రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల వరకు క్రీడాకారులు రాణించేలా ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల ద్వారా త్రోబాల్ క్రీడను మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నారు.క్రీడాకారులు క్రీడా రంగానికి బలం వారి విజయాలే అసలైన గుర్తింపు అనే స్ఫూర్తితో క్రీడాకారులకు అండగా నిలుస్తు,త్రోబాల్ అభివృద్ధికి రవికుమార్ మరింత సేవలందించాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తు ఆయన నాయకత్వంలో క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

సత్తుపల్లి, అక్టోబర్ 28,: లోకల్ గైడ్ : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గార

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రవిరెడ్డి

పెనుబల్లిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు

పెనుబల్లి, అక్టోబర్ 28: లోకల్ గైడ్:తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలంలోని వీఎం బంజర్ మేజర్ గ్రామంలో ఉన్న ఆర్కే ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు బుక్కా కృష్ణవేణి, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వసుమర్తి విశ్వనాథ్, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇన్చార్జి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు

పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి...వెల్లడి

ఉమ్మడి వరంగల్ జిల్లా

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్28(లోకల్ గైడ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని సచివాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డి, తో పాటు నాయిని లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరువు కొరల్లో కొందుర్గ్ మండలం..

పూర్తిగ వ్యవసాయ ఆధారిత జీవనాధారం,వర్షా ఆధారిత రైతాంగం...

ప్రభుత్వం వివక్షతను వీడి వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి..

స్థానిక మాజీ జడ్పీటీసీ తనయుడు ఎదిరే రామకృష్ణ..,బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

లోకల్ గైడ్ న్యూస్ 28 కొందుర్గ్ : కారు చీకట్లలా కరువు కోరలు అలుముకుంటున్న వేల,ప్రభుత్వం జాప్యమేల, కరువు మండలంగా ప్రకటించటమలో అలసత్వం ఎందుకు, మండలానికి నదులు ,ప్రాజెక్టులు నీటి ప్రధాన వనరులైన కాలువలు కూడా లేవుకదా,పూర్తిగా వర్షాధారిత వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మండలాన్ని కరువు మండలంగా గుర్తించటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనీ ,మాజీ జడ్పీటీసీ తనయుడు ఎదిరే రామకృష్ణ,తన ఆవేదన వ్యక్తం చేశారు,, కరువుచీకట్లు నెలకొన్న పరిస్థితులతో రైతులు ఇబ్బందులు పడుతున్న మండలాన్ని కరువు మండలంగా ఎందుకుప్రకటించలేదు వర్షాలు సమృద్ధిగా కురియక పంటలు ఎండిపోతూ, పెట్టుబడులు పెట్టిన రైతన్నలు నష్టాల పాలవుతున్న మండలాన్ని మాత్రం కరువు మండలాల జాబితాలో చేర్చకుండా అలసత్వం వహిస్తున్నారు.రైతులు అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకునే రోజులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం ఇంకా ఎంతకాలం ఈ ప్రాంతం రైతన్నలను మోసం చేస్తదని,ఈ ప్రాంతం స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఏ కొంచం కూడా కనిపించటం లేదన్నారు, మండల రైతులకు తక్షణ కరువు సహాయం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుక కృషి చేయాలన్నారు,లేని పక్షములోమండల ప్రజల రైతుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందనీ ఆయన అవేధన వ్యక్తం చేశారు...

బ్రిలియంట్ విద్యాసంస్థలపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండించిన కేఎన్ఆర్ సేవాదళం

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న సంస్థలపై నిరాధార ఆరోపణలు తగవు

వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి



లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి చెందిన బ్రిలియంట్ విద్యాసంస్థలపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత, నిరాధార వ్యాఖ్యలను కేఎన్ఆర్ సేవాదళం తీవ్రంగా ఖండించింది. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి సేవలను విమర్శించే ముందు, ప్రజల్లో తన పట్ల ఉన్న అభిప్రాయాన్ని మల్లన్న ఆత్మపరిశీలన చేసుకోవాలని సేవాదళం ప్రతినిధులు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిలియంట్ విద్యాసంస్థలు గత 25 ఏళ్లుగా వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సంస్థల్లో విద్యనభ్యసించిన పలువురు విద్యార్థులు వైద్యులు, ఇంజినీర్లు, వివిధ రంగాల్లో ఉద్యోగులుగా స్థిరపడ్డారని తెలిపారు. పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్న సంస్థలపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సమంజసం కాదని అన్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి నాయకుడిపై విమర్శలు చేయడం రాజకీయ లబ్ధి కోసమేనని వారు ఆరోపించారు. తీన్మార్ మల్లన్న తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేఎన్ఆర్ సేవాదళం డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ఆమనగల్లు, కల్వకుర్తి ప్రాంతాల్లో సేవాదళం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

ఆరోగ్యకరమైన, మత్తు రహిత దేశాన్ని నిర్మిద్దాం

హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు

చాహత్ బాజ్‌పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్28(లోకల్ గైడ్ న్యూస్) : ఆర్ట్స్ కళాశాల నుండి రెడ్ క్రాస్ సొసైటీ వరకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్ పాయి అన్నారు. యువత, విద్యార్థులు, ప్రజల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు నషా ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణ నుంచి హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయి జెండా ఊపి ప్రారంభించి,స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మాదకద్రవ్యాల లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత తమ శక్తి, ప్రతిభను విద్య, క్రీడలు, సామాజిక సేవ, దేశ నిర్మాణం వంటి సానుకూల కార్యక్రమాల వైపు మళ్లించాలని సూచించారు.ర్యాలీలో పాల్గొన్న రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు "మాదకద్రవ్యాలకు నో చెప్పండి–ఆరోగ్యకరమైన జీవితానికి అవును చెప్పండి,డ్రగ్స్‌కు దూరంగా ఉండండి– దేశాభివృద్ధిలో భాగస్వాములు కండి వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. మాదకద్రవ్యాల అలవాటు వ్యక్తి ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్ సి.హెచ్. సంధ్యారాణి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, డాక్టర్ గొట్టిముక్కల శ్రీలక్ష్మి, పొన్నాల సంయుక్త, రెడ్‌క్రాస్ సిబ్బంది, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆకాశాన్నంటుతున్న బియ్యం ధరలు..

సామాన్యుడిపై పెరుగుతున్న భారం!

పెరుగుతున్న ధరలతో ఆందోళనలో ప్రజలు

కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారం

కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 28 (లోకల్ గైడ్ తెలంగాణ) : నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలకు బియ్యం ధరలు భారంగా మారుతున్నాయి. ప్రతి ఇంట్లో నిత్యం వినియోగించే బియ్యం ధరలు పెరుగుతుండటంతో కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం పడుతోంది. నెలవారీ ఆదాయంలో ఎక్కువ భాగం ఆహార అవసరాలకే ఖర్చు చేయాల్సి వస్తుండటంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

రోజురోజుకూ పెరుగుతున్న భారం.

బియ్యం ప్రతి కుటుంబానికి అత్యవసరమైన ఆహార పదార్థం. ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం బియ్యాన్ని వినియోగిస్తారు. అలాంటి బియ్యం ధరలు పెరిగితే ఆ ప్రభావం నేరుగా సామాన్యులపైనే పడుతుంది. కిరాణా దుకాణాలు, బియ్యం వ్యాపారుల వద్ద వివిధ రకాల బియ్యానికి వేర్వేరు ధరలు ఉండటంతో వినియోగదారులు తమ ఆర్థిక స్థోమతకు అనుగుణంగా కొనుగోలు చేస్తున్నారు. అయితే ధరల పెరుగుదలతో గతంలో కొనుగోలు చేసినంత పరిమాణంలో ఇప్పుడు బియ్యం కొనలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబంలో నలుగురు లేదా ఐదుగురు సభ్యులు ఉన్నా నెలకు గణనీయమైన పరిమాణంలో బియ్యం అవసరమవుతుంది. ధరల్లో స్వల్ప పెరుగుదల ఉన్నా నెలవారీ ఖర్చుపై దాని ప్రభావం కనిపిస్తుంది. దీనికి తోడు కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు కూడా కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఆదాయం పరిమితంగా ఉండి ఖర్చులు పెరుగుతుండటంతో ఇతర అవసరాలను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని సామాన్యులు చెబుతున్నారు.

ధరల నియంత్రణపై ఆశలు

బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? టోకు మార్కెట్లలో ధరల పరిస్థితి ఏమిటి? మిల్లుల నుంచి వ్యాపారుల వరకు సరఫరా వ్యవస్థలో ధరలు ఎలా మారుతున్నాయి? అనే అంశాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మార్కెట్‌లో వివిధ రకాల బియ్యం ధరలు, సరఫరా పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ధరల పెరుగుదలకు గల కారణాలను గుర్తించి, వినియోగదారులకు అందుబాటు ధరల్లో బియ్యం లభించేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.మొత్తంగా బియ్యం ధరల పెరుగుదల సామాన్య కుటుంబాల జీవన వ్యయాన్ని పెంచుతోంది. ఆదాయం పెరగకపోయినా నిత్యావసరాల ఖర్చులు పెరుగుతుండటంతో ప్రజలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బియ్యం ధరలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, మార్కెట్ పరిస్థితులను సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల గుండెల్లో పొంగులేటి.. కారేపల్లి లో ఘనంగా జన్మదిన సంబరాలు!

ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో సింగరేణి మండల కాంగ్రెస్ నాయకుల వేడుకలు.. కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు

కారేపల్లి, అక్టోబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తున్న ప్రజా నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని కొనియాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఆయన నాయకత్వం పార్టీ శ్రేణులకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, తనదైన శైలిలో ప్రజాసేవ చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పొంగులేటి చేస్తున్న కృషి అభినందనీయమని తిరుపతిరావు పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించడం ఆయనలోని ప్రజాసేవా దృక్పథానికి నిదర్శనమని అన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం పొంగులేటి ప్రత్యేకత అని వివరించారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజల ఆదరాభిమానాలతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులోనూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, నాయకులు మల్లెల నాగేశ్వరరావు, మాదారం మాజీ సర్పంచ్ అజ్మీరా నరేష్ నాయక్, తోగర శ్రీను, దూద అర్జునరావు, ఆదేర్ల రామారావు, పేరుపల్లి సర్పంచ్ బానోతు వీరభద్రం, పప్పుల నిర్మల, ఎం. మల్లేష్, ఎం. సుధాకర్, బండారి నాగేశ్వరరావు, కె. బాలకృష్ణ, తురక రాంబాబు, చారి, మెడికల్ షాప్ వెంకట్, కొరివి వీరన్న, లక్ష్మీనారాయణ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు చలో ఢిల్లీ

నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో భారీ సభ

అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరగాలి: కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది అని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు వేసే హక్కు సక్రమంగా దక్కేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని, ఓటర్ల జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం 'ఓటు కాపాడండి.. దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమిస్తోందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఓటు అనేది కేవలం ఎన్నికల్లో అభ్యర్థిని ఎన్నుకునే హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని అన్నారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు నిర్వహిస్తున్న చలో ఢిల్లీ సభలో కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆమనగల్లు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సభ విజయవంతానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

నెమలి నగర్‌లో ప్రజా సమస్యలపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమంలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యంపై ప్రజల వినతులు

గండిపేట, అక్టోబర్ 28 (లోకల్ గైడ్): నార్సింగి సర్కిల్-45 పరిధిలోని మణికొండ వార్డు నంబర్ 128, నెమలి నగర్‌లో బుధవారం "వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వార్డులో పర్యటించి, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులు

నెమలి నగర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు అధికారులను కోరారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థలో మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్ల నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టడంతోపాటు, వార్డులో స్వీపింగ్ పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు.రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని, ఫైల్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజలు వివరించిన సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత విభాగాల సమన్వయంతో సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వార్డులో పారిశుధ్యం, మౌలిక వసతులు, ప్రజలకు అందించే పౌర సేవలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్రీధర్, డీఈ (ఎస్‌డబ్ల్యూఎం) ఎల్. అన్వేష్ రెడ్డి, ఏఈలు శ్రీనేష్ కుమార్, సంతోష్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచుపల్లి రెండెళ్ళి

వరి పంట దిగుబడి అంచనా కోసం పంట కోత ప్రయోగం నిర్వహణ

పంట దిగుబడి వివరాల సేకరణకు పంట కోత ప్రయోగాలు కీలకం లివ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) : నాగిరెడ్డిపేట మండలం జాప్తి జానకంపల్లి గ్రామంలో జాతీయ గణాంక సంస్థ ఆధ్వర్యంలో వరి పంట దిగుబడిని అంచనా వేసేందుకు పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు గోపాల్ వ్యవసాయ క్షేత్రంలోని సర్వే నంబర్ 41లో 5ఐ5 మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్‌ను ఎంపిక చేసి, వరి పంట దిగుబడిని అంచనా వేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పంటల దిగుబడిని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేయడానికి పంట కోత ప్రయోగాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ప్రయోగాల ద్వారా సేకరించిన వివరాలు పంటల ఉత్పత్తి అంచనాలకు, వ్యవసాయ ప్రణాళికల రూపకల్పనకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ గణాంక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, కన్సల్టెంట్ జీవరత్నం, ఎస్ఎస్ఓ రాకేష్, డిప్యూటీ ఎస్ఓ రమేష్, డీఎస్ఓ హేమావతి, వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏఈఓ రజిత, సర్పంచ్ వర్షిణి, ఉప సర్పంచ్ బాలరాజు, గ్రామ పంచాయతీ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌పై విద్యార్థులకు అవగాహన

మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదస్సు

డిజిటల్ వేదికలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రిన్సిపాల్ డాక్టర్ జన్ను విజయకుమార్

భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డీట్ కన్వీనర్ డాక్టర్ ఇ. మాధవి ఆధ్వర్యంలో విద్యార్థులకు 'తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్' (డీట్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ గతంలో ఉన్నత విద్య పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకునేవారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత డిజిటల్ యుగంలో నిరుద్యోగ యువతకు అవకాశాలను వేగంగా చేరువ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం డీట్ అనే ఆన్‌లైన్ ఉద్యోగ వేదికను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఈ వేదిక ద్వారా ఉద్యోగార్థులను వివిధ కంపెనీలు, పరిశ్రమలతో నేరుగా అనుసంధానించి వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు తగిన ఉద్యోగ అవకాశాలు అందిస్తారని వివరించారు. ముఖ్యంగా బీఏ, బీకాం, బీఎస్సీ పూర్తి చేసిన విద్యార్థులు తమ అర్హతలకు తగ్గ ఉద్యోగాలను అన్వేషించడంతో పాటు ఇంటర్న్‌షిప్‌లు, అప్రెంటిస్‌షిప్‌లు మరియు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ డిజిటల్ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కామారెడ్డి బాలసదనం నుంచి చిన్నారిని దత్తత తీసుకున్న మదనపల్లె దంపతులు

చిన్నారులకు కుటుంబ ప్రేమ, సంరక్షణ, భద్రత కల్పించడమే దత్తత లక్ష్యం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) : కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, కామారెడ్డి బాలసదనంలో ఉన్న ఒక చిన్నారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా, మదనపల్లెకు చెందిన దంపతులకు బుధవారం నిబంధనల ప్రకారం దత్తతకు అందజేశారు.చిన్నారులకు ప్రేమపూర్వకమైన కుటుంబ వాతావరణాన్ని కల్పించి, వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంతో ప్రభుత్వం దత్తత ప్రక్రియను అమలు చేస్తోంది. సంబంధిత చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా దత్తత ప్రక్రియను పూర్తి చేసి చిన్నారిని దత్తత తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ, దత్తత తీసుకున్న చిన్నారులకు కుటుంబ ప్రేమ, ఆప్యాయత, రక్షణతో పాటు మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. చిన్నారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని దత్తత తల్లిదండ్రులకు తెలిపారు. దత్తత తీసుకున్న దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేష్, సూపరిండెంట్ అరుణ్ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కల్యాణోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి శివారు అక్టోబర్ 28 (లోకల్ గైడ్) : స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నిత్య సేవలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింప జేసి సుగంధ భరిత పుష్ప మాలల తో సర్వాంగ సుందరంగా అలంకరించి శ్రీవారి వైభ వోత్సవ మండపంలో వేదమంత్రాలు మంగళ ధ్వనుల మధ్య బుధవారం నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఎల్‌నినో ప్రభావాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి అవగాహన

మహాదేవపూర్ మండల కేంద్రంలో కళాబృందం ప్రదర్శన

రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపు

భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి), : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ప్రజాసంబంధాల అధికారి డీపీఆర్ఓ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎల్‌నినో ప్రభావాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెగ్గం శిరీష కళాబృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు తమ ఆట, పాటలు, కళారూపాల ద్వారా ఎల్‌నినో పరిణామాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ... ఎల్‌నినో కారణంగా వాతావరణంలో సంభవించే మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో అనిశ్చితి మరియు కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాల గురించి ప్రజలకు స్పష్టం చేశారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా, పొదుపుగా వినియోగించుకోవాలని, పరిస్థితులకు తగినట్లుగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా పంట నష్టాలను నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరియు సామాజిక అంశాలను జానపద గీతాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జిల్లా అధికారుల మార్గదర్శకత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులోనూ విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు సెగ్గం శిరీష, గడ్డం నాగమణి, కాస స్వాతి, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, ఓనపాకల కుమార్, చిలుముల మధుబాబు తదితరులు పాల్గొని తమ ప్రదర్శనలతో ప్రజలను ఆకట్టుకున్నారు.

జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ కమిషన్ మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్‌గా డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ వరుసగా ఎనిమిదోసారి ఎంపికయ్యారు

20 ఏళ్లుగా సామాజిక సేవలు..

మానవ హక్కుల పరిరక్షణకు మరింత కృషి చేస్తా

జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ కమిషన్‌కు కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ ఆనంద్ కుమార్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి): జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ కమిషన్ (ఎన్ హెచ్ ఆర్ ఎస్ జె సి) మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్‌గా డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ వరుసగా ఎనిమిదోసారి ఎంపికయ్యారు. ఈ మేరకు కమిషన్ జాతీయ అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు డాక్టర్ మహతాబ్ రే ఆయనకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో మరోసారి బాధ్యతలు అప్పగించిన కమిషన్ ప్రతినిధులకు డాక్టర్ ఆనంద్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా రక్తదాతగా, అన్నదాతగా, సామాజిక సేవా కార్యకర్తగా వివిధ రంగాల్లో నిరంతరం సేవలందిస్తున్నట్లు తెలిపారు. తాను చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి మరోసారి జిల్లా చైర్మన్‌గా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ నియామకంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు.మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా అని తెలిపారు.ప్రతి మనిషికి మానవ హక్కులు ప్రాథమికమని, జాతి, లింగం, జాతీయత, రంగు, మతం తదితర భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు వర్తిస్తాయని డాక్టర్ ఆనంద్ కుమార్ తెలిపారు. జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, హింసకు వ్యతిరేకంగా రక్షణ, అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ, విద్య, ఉపాధి వంటి హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.సమాజంలోని యువత, పిల్లలు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, సాధారణ ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. హక్కులకు భంగం కలిగినప్పుడు బాధితులకు తగిన మార్గదర్శకత్వం అందించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం, శాంతి, మానవతా విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. తన సేవలను గుర్తించి వరుసగా ఎనిమిదోసారి జిల్లా చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ కమిషన్ తెలంగాణ అధ్యక్షుడు, ఇండియా ఇన్‌చార్జి సర్వేందర్‌తో పాటు జాతీయ అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు డాక్టర్ మహతాబ్ రేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా తనకు అన్ని విధాలా సహకరిస్తున్న కుటుంబ సభ్యులు, మీడియా మిత్రులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, కమిషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ నిస్వార్థ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ స్పష్టం చేశారు.

జనాభా గణన 2027ను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) : జిల్లాలో జనాభా గణన 2027 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. జనాభా గణన నిర్వహణకు సంబంధించి తహసీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా గణన ద్వారా సేకరించే సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిబంధనల ప్రకారం సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని సూచించారు. జనాభా గణనకు సంబంధించిన విధివిధానాలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, జనాభా గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు జనాభా గణన 2027లో భాగంగా రెండో దశ జనాభా లెక్కింపునకు సంబంధించి రెండు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో మాస్టర్ శిక్షకులు డాక్టర్ భుక్య రవి కుమార్, ఏ.ఆర్. యుగంధర్ బాబు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, నమోదు విధానం, సాంకేతిక అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), విక్టర్ ,జిల్లా రెవెన్యూ అధికారి.పాండు, బాన్సువాడ ఆర్డీవో రవీందర్, రెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, ముఖ్య ప్రణాళిక అధికారి రఘునందన్, సంబంధిత అధికారులు, జిల్లాలోని 25 మండలాలు, 4 మున్సిపాలిటీలకు చెందిన తహసీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ బస్సు డ్రైవర్ల వేతనాలు పెంచాలి

ఔట్సోర్సింగ్ ఏజెన్సీ తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలి– సిఐటీయు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్లగొండ ఆర్టిసి డిపోలో ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతున్న డ్రైవర్లు మరియు ఇతర కార్మికుల వేతనాలు ఇతర సమస్యల పరిష్కారం కోసం జెబిఎం ఇ సిస్కాన్ సంస్థల అధికారులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య కార్మిక శాఖ అధికారులను కోరారు.బుధవారం ఆర్టీసీ ఎలక్ట్రి కల్ బస్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) నలగొండ డిపో కమిటీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ కార్మిక శాఖ అధికారి అరుణ ను కలిసి ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వారితో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గత 18 నెలలుగా నలగొండ డిపోలో సుమారు 280 మంది ఎలక్ట్రికల్ బస్సులు నడుపుతూ అతి తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారని అన్నారు. వేతనాలు పెంచి ఇతర సమస్యలు పరిష్కరించాలని సిస్కాన్ మ్యాన్ పవర్ ఏజెన్సీ వారికి, జేబీఎం బస్సుల నిర్వహణ సంస్థ వారికి అనేకమార్లు వినతిపత్రం ఇచ్చినప్పటికీ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.యూనియన్ ఏర్పాటు చేసుకున్న తర్వాత కార్మికులపై కక్ష సాధింపు చర్యలు పెరిగాయని ,చిన్న చిన్న విషయాలకు డ్యూటీలు ఆపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకొని జేబీఎం ,ఇస్కాన్ మ్యాన్ పవర్ ఏజెన్సీ వారితో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మిక సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కార్మికునికి సంస్థ తరపున బ్యాంకు ఖాతా తెరిచి ప్రతినెల 5వ తారీఖులోపు జీతభత్యాలు చెల్లించాలని, ప్రతి డ్రైవరుకు నెలకు రూ.30,000/- వేతనం చెల్లించాలని కోరారు.ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ ఇ హెల్త్ కార్డులు జారీ చేయాలని, 25 లక్షల ఇన్సూరెన్స్ చేయాలని, ప్రతి కార్మికునికి గుర్తింపు కార్డు, జాయినింగ్ లెటర్లు వెంటనే జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్మికులు సంతకాలు చేసిన ముందస్తు రాజీనామా పత్రాలను బేషరతుగా రద్దు చేయాలని, బస్సు షెడ్యూలు టైం దాటినచో ఓ.టి. చెల్లించాలని,నైట్ హాల్ట్ చేయు డ్రైవర్ కు తప్పనిసరిగా బత్తా రూ.300/-లు అదనంగా చెల్లించాలి. ఎక్స్ట్రెస్ డ్రైవర్ కు 450 కిలో మీటర్లు మించిన యెడల ఓ.టి. చెల్లించాలని కోరారు. శ్రీబాలాజి కన్సల్టెన్సీ ద్వారా కార్మికుల జీతభత్యాలు నుండి పి ఎఫ్ , ఈ ఎస్ ఐ పేర కోత విధించిన మొత్తం దబ్బులను తక్షణమే కార్మికు లకు చెల్లించాలని, కార్మికుల జీతానికి సంబంధించి పి ఎఫ్ , ఈ ఎస్ ఐ వివరాలతోపాటు పే స్లీప్ జారీ చేయాలని,డ్యూటీలో ప్రమాదం సంభవిస్తే బస్సుకు గాని, డ్రైవర్ కు గాని ఏదైనా నష్టం జరిగితే పూర్తి బాధ్యత సంస్థ/కంపెనీ భరించాలని కోరారు. కార్మికులకు ప్రతి సంవత్సరం బోనస్ +2 జతల బట్టలుంషూస్ తప్పనిసరిగా ఇప్పించాలని. బస్సు బయలుదేరు సమయంలో ఏమైనా రిపేరు కాంప్లెంట్ చేసినచో తక్షణమే స్పందించి 0 ప్రమాదాలు జరగకుండా నివారించాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఎలక్ట్రికల్ బస్సు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు, నల్గొండ డిపో అధ్యక్షులు కాసాని రమేష్ కార్యదర్శి పుట్టపంగి గణేష్ కోశాధికారి పూల సోమన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్షి

ప్రజల అభిమానమే నిజమైన సంపద..
ప్రజాసేవే తిరుమల రావు లక్ష్యం!

గేట్ కారేపల్లిలో అట్టహాసంగా గుడిపూడి తిరుమల రావు జన్మదిన వేడుకలు..

శాలువాలు, పూలమాలలతో ఘన సత్కారం

గేట్ కారేపల్లి,అక్టోబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్): ప్రజల అభిమానమే తనకు నిజమైన సంపదని, ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమల రావు అన్నారు. గేట్ కారేపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం గ్రామ యువత ఆధ్వర్యంలో తిరుమల రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువత, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వేడుకలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా తిరుమల రావు మాట్లాడుతూ తనపై అభిమానంతో జన్మదిన వేడుకలు నిర్వహించిన గేట్ కారేపల్లి యువతకు, శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేయడమే తన అభిమతమని పేర్కొన్నారు. ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు తనకు మరింత బాధ్యతను పెంచుతున్నాయని, భవిష్యత్తులోనూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ అయిలయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, దేవ్లా నాయక్, సర్పంచులు టోనీ, ఎల్లయ్య, ఉమాశంకర్, కడియాల సుధాకర్, ఈసాల నాగేశ్వరరావు, ఊరికొర్ల వీరభద్రం, షేక్ హాజిమియా, తాళ్లూరి సాయికృష్ణ, కంటగాని కిషోర్, కమలాకర్, మేకల నవీన్, మర్రి సాయి, మర్రి ఆనందరావు, నూకల మోహన్ రావు, పిట్టల మధు, అడపా వెంకటేశ్వర్లు తదితర నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని తిరుమల రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరుబాట,

శ్రీరంగాపూర్ ,చిన్న ఎల్కిచెర్ల . దేవునిపల్లి వరకు బి టి రోడ్ నిర్మాణం చేపట్టాలి..

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలి.

టీఆర్పీ నాయకులు ఎమ్మే సంతోష్,. దర్గా వెంకటేష్,

రాము..

లోకల్ గైడ్ న్యూస్ 28 కొండుర్గ్ : శ్రీరంగాపూర్ నుండి దేవునిపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించాలని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు బుధవారం, నేడు ఒక్కరోజు నిరహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మార్గములో ప్రయాణం రాత్రి వేళ్ళలో చాలా ప్రమాద కరంగా మారింది , అత్యవసర పరిస్థితులలో మరింత ఇబ్బందులను కలిగిస్తుందని,అన్నారు, గ్రామీణ వ్యవసాయ ఆధారిత ఈ ప్రాంతంలో గడచిన మూడు సంవత్సరాలుగా ప్రజా రవాణా కష్టాలు అధికమయ్యాయి,,ఈ మార్గంలో బిటి రోడ్డు నిర్మించటం వల్ల రవాణ వ్యవస్థ ఇందుకు లేకుండా అటు మహబూబ్ నగర్ ,వెళ్ల వచ్చు అలాగే షాద్ నగర్,కూడా చాలా త్వరగా వెళ్లవచ్చు, ఈరోడ్ నిర్మాణం వల్ల,శ్రీరంగాపూర్, చిన్న ఎల్కిచెర్ల,,పుల్లప్పగూడ ,అయోధ్యపూర్ తండా,దేవునిపల్లి, ఇటు పర్వతపూర్,తంగేలపల్లి,గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ గ్రామంలో పెద్ద పెద్ద ప్రజా ప్రతినిధులు ఉన్న వారి పనితీరు మాత్రం సున్నా, మాజీ యం, పి పి, ,మాజీ వైస్ యం పి పి లు కూడా వారి గ్రామాలకు ప్రజా రవాణా వ్యవస్థ ,ను బి టి రోడ్ ను మంజూరు చేయలేక పోయారు ,ప్రజా రవాణ వ్యవస్థ బాగుంటేనే ప్రజా దైనందిన జీవన ప్రమాణాలు బాగుంటాయి, అది అత్యవసర పరిస్థితుల్లయినైన,నిరంతర ,రవాణ సేవల్లో నైనా,దాదాపు మూడు సంవత్సరాల క్రితం రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించారు, ఆది నేటికి సైతం,రోడ్ నిర్మాణం పూర్తి కాక చాలా అధ్వానంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు,గురిచేస్తుంది, చినుకు పడితే చిత్తడి,,గుంతల రోడ్ లో దుమ్ము దూలీ ,ప్రయాణ అవస్థలు చాలా ఇబ్బందికరంగా మారాయి, ప్రభుత్వం చలించి వెంటనే బిటి రోడ్ నిర్మాణ పనుల ప్రారంభించాలని,లేనిచో మరింత ప్రజా ఉద్యమం ప్రారంభిస్తామని వారు,తెలిపారు.. ఈకార్యక్రమంలో నియోజక వర్గం అధ్యక్షులు ఎమ్మే సంతోష్,కొండుర్గ్ మండల అధ్యక్షులు దర్గా వెంకటేష్,జిల్లేడు చౌదరిగూడెం, మండల అధ్యక్షులు డి రాము,,అవ జగన్ ,గల్లా శ్రీనివాసు, కాశ యాదగిరి ఎల్ల రాజు,,,శ్రీకాంత్ , కృష్ణయ్య, పాల్గొన్నారు..

సురక్షిత క్లిక్ ...సురక్షిత బచ్ పన్

జడ్జి సాయి మనోజ్

నారాయణపేట అక్టోబర్ 28: నేటి సాంకేతిక సమాజంలో పిల్లలు సురక్షిత క్లిక్ చేస్తే సురక్షిత భవిష్యత్తు ఉంటుందని నారాయణపేట సివిల్ జడ్జి సాయి మనోజ్ అన్నారు. "సురక్షిత్ బచ్‌పన్ అభియాన్" లో భాగంగా బుధవారం మూడవ రోజు బుధవారం "సురక్షిత్ క్లిక్, సురక్షిత్ బచ్‌పన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే ఒకే ఒక్క "తప్పుడు క్లిక్" మన బాల్యాన్ని, మన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేయగలదన్నారు. అందుకే "సేఫ్ క్లిక్" అనేది "సేఫ్ చైల్డ్ హుడ్" కి పునాది అని అన్నారు."సురక్షిత్ బచ్‌పన్ అభియాన్" లో భాగంగా మూడవ రోజు ఘనంగా "సురక్షిత్ క్లిక్, సురక్షిత్ బచ్‌పన్ పట్టణంలోని గవర్నమెంట్ స్కూల్, సివిల్ లైన్ లో కార్యక్రమం నిర్వహించారు.ఈ రోజుల్లో మనం డిజిటల్ ప్రపంచంలో బతుకుతున్నాం. చేతిలో స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ లేని ఇల్లు లేదు. చదువులకైనా, ఆటలకైనా, సమాచారం కోసమైనా మనం ఇంటర్నె ట్‌పై ఆధారపడుతున్నాం అన్నారు. అయితే, ఈ డిజిటల్ ప్రపంచం ఎంత ఉపయోగకరమో, అంతే ప్రమాదకరంగా కూడా మారిందన్నారు. మనం చేసే ఒకే ఒక్క "తప్పుడు క్లిక్" మన బాల్యాన్ని, మన భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేయగలదు. అందుకే "సేఫ్ క్లిక్" అనేది "సేఫ్ చైల్డ్ హుడ్" కి పునాది అని అన్నారు.లక్ష్మీపతి మాట్లాడుతుపేదలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు,ఎస్సీ,ఎస్టీ లకు ఉచితంగా లాయర్ ని ఇస్తుందనీ,పొక్సో పై అవగాహన కల్పిస్తుందనీ. బాలలు ఏ సమస్యలో ఉన్నా డి ఎల్ ఎస్ ఏ అండగా ఉంటుందనీ తెలిపారు. పిల్లలు ఇంటర్నెట్‌లో ఏం చూస్తు న్నారు, ఎవరితో మాట్లాడు తున్నారు అనేది తల్లిదండ్రు లు,ఉపాధ్యాయులు గమ నించాలన్నారు. సైబర్ భద్రతపై ఇంట్లో, స్కూళ్లలో అవగాహన కల్పించాలన్నారు. తెలుసుకున్న చట్టాలను ఇంటికి వెళ్లి మీ తల్లిదండ్రు లకు, తోటి స్నేహితులకు తప్పక చెప్పండనీ. సాంకే తికతను మన ఎదుగుద లకు వాడుకుందామని, కానీ దానికి బానిసలం కాకూడదన్నారు.ఈ కార్యక్రమంలో ఎడ్యుకేష నల్ డిపార్ట్మెంట్ సంగీత, చైల్డ్ డిపార్ట్మెంట్ కరిష్మా, నర్సిములు, భరోసా సెంటర్ అశ్విని, సఖి సెంటర్ చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,డి ఎల్ ఎస్ ప్యానల్ న్యాయవాదు లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలి తాలు ఖర్గేకు గుణ పాఠం

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు

నారాయణపేట అక్టోబర్ 28 : కర్ణాటకలో అక్టోబర్ 23న జరిగిన 4 ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైంది అని 4 స్థానాలకు గాను 3 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ, ఒక స్థానంలో ఎన్డీఏ మిత్ర పక్షం జేడీఎస్ విజయం సాధించాయన్నారు.ఇకనైనా కాంగ్రెస్ సర్ను,ప్రధాని మోడీని విమర్శించడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో హితవు పలికారు.జాతీయ కాంగ్రెస్ పార్టీ కి అధ్యక్షుడుగా ఉన్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్రమోడీ నీ వ్యక్తిగతం గా విమర్శించడం సొంత కర్ణాటక రాష్ట్రంలో మేధావు లు బిజెపిని గెలిపించి ఖర్గే కు కర్రు కాల్చివాత పెట్టారని అన్నారు.ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కూడా బిజెపి ఎన్ డి ఏ కూటమి కైవసం చేసుకోవడం కాంగ్రెస్ ప్రభు త్వంపై ప్రజల్లో, విద్యావం తుల్లో ఎంతటి వ్యతిరేకత ఉందో స్పష్టం చేస్తోంద న్నారు.అధికారంలో ఉండి, అన్ని హంగులు ఉన్నా కాంగ్రెస్ ఒక్క స్థానం కూడా గెలవలేకపోవడం వారి పాలనా వైఫల్యానికి నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయులు, పట్ట భద్రులు లాంటి మేధావి వర్గం కూడా కాంగ్రెస్ ను తిరస్కరించి బీజేపీ కూటమికి పట్టం కట్టడం శుభపరిణామం అన్నారు. ఇది కేవలం ఎన్నికల విజ యం కాదు, ధర్మం గెలిచిన విజయం, ఎన్ డి ఎ పై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం అన్నారు.

శివన్నగూడెం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి.

- డా. నాగం వర్షిత్ రెడ్డి

రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ నిర్మించి నారాయణపురం,

చౌటుప్పల్ మండలాలకు సాగునీరు అందించాలి .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందించేందుకు శివన్నగూడెం ప్రాజెక్టు పనులను తక్షణమే పూర్తి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల బీజేపీ అధ్యక్షుల తో, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి శివన్నగూడెం ప్రాజెక్టును సందర్శించి, పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల రైతులకు సాగునీరు అందించేందుకు రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ నిర్మించాలని కోరారు.శివన్నగూడెం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల ద్వారా ప్రతిపాదిత రాచకొండ రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుంచి గొలుసుకట్టు చెరువులను నింపేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. తద్వారా ఈ ప్రాంతంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించి రైతాంగానికి న్యాయం చేయాలన్నారు.డిండి ప్రాజెక్టు విషయంలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఒక విధంగా, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరో విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ పరస్పర విరుద్ధ వైఖరులు కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ విధానాలకు నిదర్శనమని ఆరోపించారు. రైతులకు అవసరమైనది ప్రకటనలు కాదని, ప్రాజెక్టు పనుల పూర్తితో పాలాలకు సాగునీరు అందించడమేనని పేర్కొన్నారు. జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ ప్రాంత రైతుల సాగునీటి సమస్యలపై తక్షణమే స్పందించి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తికి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి, నిర్దీత గడువులోగా పనులు పూర్తి చేయాలని కోరారు. రైతులకు సాగునీరు అందించడం రాజకీయాలకు అతీతమైన బాధ్యత అని డా. నాగం వర్షిత్ రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలతో పాటు సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల రైతాంగానికి సాగునీరు అందే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, తొమ్మిది మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవులలో మాల, మాదిగలు పనికిరారా.....

అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ....

లోకల్ గైడ్ (28అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో చైర్మన్ పోస్టులలో మాల మాదిగలను నియామకం చేయకపోవడం దురదృష్టకరమని ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి మాల మాదిగల పట్ల ఉన్నటువంటి ద్వేషాన్ని తెలియజేస్తుందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న ఆరోపించారు. గతంలో రిజర్వేషన్ ప్రకారం ఎన్నికల నిర్వహించేవారు అప్పుడు రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్లు ద్వారా చైర్మన్ సభ్యులుగా పదవులు దక్కి మాల మాదిగలకు సరైన ప్రాతినిధ్యం లభించేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ లను, సభ్యులను నామినేటెడ్ ద్వారా నియమిస్తూ ఆర్థికంగా లేక పోటీచేయలేని ంఎ నాయకులకు మంచి అవకాశంగా చట్టాన్ని సవరించడం జరిగింది. కానీ సవరించిన చట్టంలో రిజర్వేషన్లు కేటాయించకపోవడం మాల మాదిగలను రాజకీయంగా ఎదగనీయకపోవడం. ఇదొక కుట్రపూరితంగా జరుగుతుందని విమర్శించారు. ఈ విధానం ద్వారా రాజకీయంగా మాల మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. మాల మాదిగలు ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే మాల మాదిగల పార్టీగా ఉండేది.కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం మాల మాదిగల పట్ల ఈ వివక్షను కొనసాగించడం కాంగ్రెస్ పార్టీకే నష్టం చేకూరుస్తుందని హెచ్చరించారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఇప్పటికే ఎనిమిది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులను కమిటీలను నియమించడం జరిగింది. దాంట్లో అత్యధికంగా రెడ్డిలకు 6 కేటాయించడం ఒకటి బీసీ ఒకటి ర్ కి కేటాయించడం జరిగింది.దాంట్లో ఒక్కటి కూడా ఎస్సీ మాల, మాదిగలకు ఇవ్వకపోవడం దురదృష్టకరం.

అదేవిధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 14 సొసైటీ చైర్మన్ ల నియమించగా దాంట్లో రెడ్డి ఆరు నియమించి ఎస్సీలను ఒకరిని కూడా నియమించలేదు.

ఇంత అన్యాయం జరుగుతున్న కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి ఎస్సీ సెల్ నాయకులు, ఎస్సీ నాయకులు వారికి పదవులు రాకపోయినా స్పందించకపోవడం వారి బానిసత్వానికి నిదర్శనమని తెలిపారు. ఎస్సీ సెల్ బాధ్యులు వారి పార్టీ పెద్దలను ప్రశ్నించాలని దాని వలన ఎంతో మందికి పదవులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. "అడగనిది అమ్మ అయినా అన్నం పెట్టదని" సామెత మనకు తెలిసిందే మీరు గట్టిగా అడగండి నాయకులకు ఎలా అర్థమవుతుంది పార్టీ పెద్దలు,ఎఫ్రీ లు ఒక వర్గానికి వత్తాసు పలుకుతూ అగ్రకులానికి పదవులు ఇస్తున్నటువంటి సందర్భాన్ని మీరు ఎందుకు గుర్తు చేయరు? ఎందుకు నిలదీయరు? అని ఎస్సీ సెల్ బాధ్యులను నిలదీశారు. ఎమ్మెల్యేలు మంత్రులు, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని ఆలోచించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్ పాటించాలని మాల, మాదిగలకు సరియైన ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు వ్యతిరేక పార్టీగా మారే అవకాశం ఉంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తల్ల గంగారం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న జిల్లా ప్రధాన కార్యదర్శి గైనీ రాజు పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట అక్టోబర్ 28: పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయ మైనవని నారాయణపేట ఎస్పి వినీత్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ బుధవా రం నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పిస్తూ భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరి గింది.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ ఆర్డీఓ ఆఫీస్, పాత బస్టాండ్, మెయిన్ చౌక్, సుభాష్ రోడ్, సత్యనారా యణ చౌరస్తా, యాద్గిరి రోడ్డు, జిశాన్ హోటల్, అంబేద్కర్ చౌరస్తా, మున్సి పల్ పార్క్ మీదుగా తిరిగి ఎస్పీ కార్యాలయం పరేడ్ మైదానం వరకు కొనసాగిం ది. ర్యాలీ ఆద్యంతం పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుం టూ జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించే సందేశాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, సమాజంలో నేరాల నియం త్రణ కోసం పోలీసులు నిరంతరం అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణ లో ఎన్నో సవాళ్లను ఎదు ర్కొంటూ, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీ స్ అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీ యమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం దేశంలో 154 ప్రాణాలు త్యాగాలు చేశా రని వారి త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయ కమని, వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యత అని అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మ రణ వారోత్సవాల నిర్వ హణ ప్రధాన ఉద్దేశం అమరవీరుల త్యాగాలను ప్రజలకు గుర్తుచేయడంతో పాటు, వారి సేవా స్ఫూర్తిని భావితరాలకు అందించడం అని తెలిపారు. విధి నిర్వ హణలో ప్రాణాలు కోల్పో యిన పోలీసుల కుటుంబా ల త్యాగాలను కూడా సమా జం ఎల్లప్పుడూ గుర్తుంచు కోవాలని అన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన అమర వీరుల త్యాగాలకు సమా జం గౌరవం తెలపాలని పేర్కొన్నారు.పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావడానికి, పోలీసుల విధులు, బాధ్యతలపై ప్రజ ల్లో అవగాహన పెంపొందిం చడానికి ఇలాంటి కార్యక్ర మాలు దోహదపడతాయని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా భద్రతా కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యం గా యువత క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చు కోవాలని సూచించారు. సైకిల్ ర్యాలీలు ఆరోగ్య పరిరక్షణకు, పర్యావరణ కాలుష్య నియంత్రణకు కూడాఉపయోగపడతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్క రూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహ కరించాలని, నేరాల నియం త్రణలో ప్రజల భాగస్వా మ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు.పోలీస్ అమర వీరుల సంస్మరణ వారో త్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ అవగా హన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాలు, కొవ్వొత్తుల ర్యాలీల ద్వారా అమరవీరుల త్యాగాలను ప్రజలకు చేరవేస్తూ, పోలీ స్--ప్రజల మధ్య సంబంధా లను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామ ని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు మహేష్, నల్లపు లింగయ్య, సీఐ లు శివ శంకర్ రామ్ లాల్ భగవంత్ రెడ్డి, సైదులు, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు సతీష్ రెడ్డి, విజయ్ కుమార్, చంద్ర శేఖర్, పురుషోత్తం, భాగ్య లక్ష్మీ రెడ్డి, కృష్ణం రాజు, రాజు, నవీద్, మహేందర్ రెడ్డి, గాయత్రి, రేవతి శిరీష, శివ శంకర్ రామ్ లాల్,రమేష్ తది తరులు పాల్గొన్నారు.

కున్సి పాఠశాలలో విజయ వంతంగా ఈ-వ్యర్థాల సేకరణ

పర్యావరణ యోధులు గా మారిన విద్యార్థులు

నారాయణపేట అక్టోబర్ 28: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ పాఠశాల విద్యాశాఖ 'మిషన్ లైఫ్' ఇచ్చిన పిలుపు మేరకు, నారాయ ణపేట జిల్లా కృష్ణా మండ లంలోని పీఎం శ్రీ జెడ్.పి.హెచ్.ఎస్ కున్సి పాఠశాలలో ఈ-వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం దిగ్విజయంగా నిర్వహించారు.నేను ఒక ఈ-వ్యర్థాల యోధుడు అనే స్ఫూర్తిదాయక నినాదంతో పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణానికి హాని చేసే పాత మొబైల్ ఫోన్లు, పాడై న ఇతర ఎలక్ట్రానిక్ పరిక రాలను తమ ఇళ్ల నుంచి సేకరించి పాఠశాలకు తీసు కువచ్చారు.?ఇలా విద్యార్థు లు సేకరించిన ఈ-వ్యర్థాల ను సురక్షితమైన రీసైక్లింగ్ నిమిత్తం కృష్ణా మండల విద్యా వనరుల కేంద్రానికి పంపించడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.?చిన్న వయసులో నే వ్యర్థాల విభజన, పర్యా వరణ పరిరక్షణ పట్ల అవ గాహన పెంచుకుని స్వచ్ఛ మైన సమాజ నిర్మాణంలో భాగస్వాములైన విద్యా ర్థులను, ఇందుకు వారిని నిరంతరం ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయ బృం దము ను పాఠశాల హెడ్మా స్టర్ బి సంతోషి అభినం దించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజా మేధావుల సదస్సు

కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్

నారాయణపేట అక్టోబర్ 28: ప్రజాస్వామ్య పరిరక్షణ కోసంనవంబర్ ఒకటవ తేదీ ఆదివారం నాడు ఉదయం 11 గంటలకు నారాయణ పేట జిల్లా కేంద్రంలో శాస నపల్లి రోడ్ లోని లక్ష్మీ బాంకెట్ హాల్ లో మేధా వుల సదస్సు నిర్వహిస్తు న్నట్లు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేధావుల సమావేశానికి, సమాజం లోని డాక్టర్లు న్యాయవా దులు లెక్చరర్లు టీచర్లు కుల సంఘాల నాయకులు వ్యాపార వర్తకులు ఇతరే తర మేధావి వర్గాల అందరి కీ ఇదే మా ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. దేశ విచ్ఛిత్తికి ప్రజాస్వామ్య అపహాస్యానికి వివిధ రకా ల పేర్లతో విదేశీ నిధులతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన వ్యవస్థలను కూల్చి వేయడానికి సిద్ధ మవుతున్న వేళ మేధావు లు కదలివచ్చి మేధావుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మేధావుల సమావేశాన్ని జయప్రదం చేయాలనీ కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెడ్డి

నారాయణపేటలో ఘనం గా జిల్లాస్థాయి రోల్ ప్లే పోటీలు

విజేతలకు బహుమతులు

నారాయణపేట, అక్టోబర్ 28 : స్కర్ట్ తెలంగాణ, జనా భా విద్యా విభాగం ఆధ్వర్యంలోనారాయణపేట జిల్లా స్థాయి రోల్ ప్లే పోటీలు పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్, నారాయణపేటలో నిర్వ హించారు. వివిధ పాఠ శాలలకు చెందిన విద్యా ర్థులు ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు, లింగ సమాన త్వం, బాధ్యతాయుత పౌరసత్వం తదితర అంశాలపై పాత్రధారణల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ఏ ఎం ఓ విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజే శారు.విజేతల వివరాలు..

ప్రథమ బహుమతి: కేజీబివి, మరికల్

– ద్వితీయ బహుమతి: జెడ్ పి ఎచ్ఎస్, దామర్‌గిద్ద

– తృతీయ బహుమతి: జి ఎచ్ ఎస్ గ్రౌండ్, నారా యణపేట విద్యార్థులు గెలుచుకున్నారు.

ఈ సందర్భంగా విద్యా సాగర్ మాట్లాడుతూ, రోల్ ప్లే వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సంభాషణా నైపుణ్యాలు, బృంద స్ఫూర్తి, సామాజిక బాధ్యతను పెంపొందిస్తా యని తెలిపారు. బహు మతి సాధించడం ఒక విజయమైతే, ధైర్యంగా పాల్గొని కొత్త విషయాలను నేర్చుకోవడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు నిరంతర సాధనతో ఉన్నత లక్ష్యా లను చేరుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జనాభా విద్యా విభాగం కోఆర్డినేటర్లు కనకప్ప, నర్సప్ప, గిరిజ పాల్గొని పోటీల నిర్వహణలో సమన్వయం చేశారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ఉపాధ్యా యులు, సమన్వయ కర్తల ను అధికారులు అభినం దించారు.

విద్యానగర్ కాలనీలో తాగునీటి ఎద్దడి తీర్చాలి

మౌలిక వసతులు కల్పించాలి.. మున్సిపల్ కమిషనర్‌కు వినతి

కాలనీ అధ్యక్షుడు ఎం.ఏ. పాషా

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు విద్యానగర్ కాలనీలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించి, కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కాలనీ అధ్యక్షుడు ఎం.ఏ. పాషా కోరారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.ఏ. పాషా మాట్లాడుతూ.. విద్యానగర్ కాలనీలో ప్రస్తుతం ఒకే బోరు ఉండటంతో కాలనీవాసులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తుగా స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మిషన్ భగీరథ, నల్లా జల పథకాల ద్వారా ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ అందించి, నిరంతర తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలనీలో సీసీ రహదారులు, భూగర్భ మురుగునీటి కాలువలు వంటి మౌలిక వసతులు కల్పించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు చుక్క అల్లాజీ గౌడ్, కాలనీ ఉపాధ్యక్షుడు వర్కాల శేఖర్, కోశాధికారి సుదర్శన్ రెడ్డి, కాలనీవాసులు అంకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరుబాట

శ్రీరంగాపూర్ ,చిన్న ఎల్కిచెర్ల . దేవునిపల్లి వరకు బి టి రోడ్ నిర్మాణం చేపట్టాలి..

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా వ్యవస్థను వెంటనే ఏర్పాటు చేయాలి.

టీఆర్పీ నాయకులు ఎమ్మే సంతోష్.. దర్గా వెంకటేష్, రాము..

లోకల్ గైడ్ న్యూస్ 28 కొండుర్గ్ : శ్రీరంగాపూర్ నుండి దేవునిపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించాలని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు బుధవారం,ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మార్గములో రాత్రి వేళ్ళలో ప్రయాణం చాలా ప్రమాద కరంగా మారింది అత్యవసర పరిస్థితులలో మరింతఇబ్బందులనుకలిగిస్తుందనిఅన్నారు, గ్రామీణ వ్యవసాయ ఆధారిత ఈ ప్రాంతానికి గడచిన మూడు సంవత్సరాలుగా ప్రజా రవాణా కష్టాలు అధికమయ్యాయి ఈ మార్గంలో బిటి రోడ్డు నిర్మించటం వల్ల రవాణ వ్యవస్థ ఇందుకు లేకుండా అటు మహబూబ్ నగర్ ,వెల్ల వచ్చు షాద్ నగర్,కూడా చాలా త్వరగా వెళ్లవచ్చు,ఈరోడ్ నిర్మాణం వల్ల,శ్రీరంగాపూర్, చిన్న ఎల్కిచెర్ల,,పుల్లప్పగూడ ,అయోధ్యపూర్ తండా,దేవునిపల్లి, పర్వతపూర్,తంగేలపల్లి,గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈ గ్రామంలో పెద్ద పెద్ద ప్రజా ప్రతినిధులు ఉన్న వారి పనితీరు మాత్రం సున్నా, మాజీ యం, పి పి, ,మాజీ వైస్ యం పి పి లు కూడా వారి గ్రామాలకు కనీస ప్రజా రవాణా వ్యవస్థ ,ను, బి టి రోడ్ ను మంజూరు చేయలేక పోయారు ,ప్రజా రవాణ వ్యవస్థ బాగుంటేనే ప్రజా దైనందిన జీవన ప్రమాణాలు బాగుంటాయి, అది అత్యవసర పరిస్థితుల్లయినైన,నిరంతర ,రవాణ సేవల్లో నైనా,దాదాపు మూడు సంవత్సరాల క్రితం రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించారు, ఆది నేటికి సైతం,రోడ్ నిర్మాణం పూర్తి కాక చాలా అధ్వానంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు,గురిచేస్తుంది, చినుకు పడితే చిత్తడి,,గుంతల రోడ్ లో దుమ్ము దూలీ ,ప్రయాణ అవస్థలు చాలా ఇబ్బందికరంగా మారాయి, ప్రభుత్వం చలించి వెంటనే బిటి రోడ్ నిర్మాణ పనుల ప్రారంభించాలని,లేనిచో మరింత ప్రజా ఉద్యమం ప్రారంభిస్తామని వారు,తెలిపారు..ఈకార్యక్రమంలో నియోజక వర్గం అధ్యక్షులు ఎమ్మే సంతోష్,కొండుర్గ్ మండల అధ్యక్షులు దర్గా వెంకటేష్,జిల్లేడు చౌదరిగూడెం, మండల అధ్యక్షులు డి రాము,,అవ జగన్ ,గల్లా శ్రీనివాసు,కాశ యాదగిరి ఎల్ల రాజు,శ్రీకాంత్ , కృష్ణయ్య, పాల్గొన్నారు..

ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు

చైర్ పర్సన్ జ్యోతి రమేష్

లోకల్ గైడ్ అక్టోబర్ 28 : మహబూబాబాద్ జిల్లా లో ఇటీవలే హాస్పటల్లో చికిత్స పొందిన 1వ వార్డు కౌన్సిలర్ ధూపాటి స్పందన వినయ్ తల్లి పరామర్శించిన చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్. మహబూబాబాద్ కేంద్రంలోని ఈదులపూస పెళ్లి 1వ వార్డు కౌన్సిలర్ ధూపాటి స్పందన వినయ్ తల్లి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకొని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఈరోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి తల్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్యం ఎలా ఉందని ఆరా తీశారు. త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.ప్రజాప్రతినిధులుగా ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు, కష్టసమయాల్లో ప్రజలకు అండగా నిలవడం, ఆప్యాయతతో పలకరించడం, వారి కుటుంబాలకు ధైర్యాన్ని అందించడం కూడా మన బాధ్యత అన్నారుఅనారోగ్యంతో బాధపడుతున్న వారు త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ నీరుటి హైమ లక్ష్మీనారాయణ, 32వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఖలీల్,2వ వార్డు కౌన్సిలర్ అంబాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరువు కోరల్లో కారేపల్లి రైతాంగం.. పరిహారం చెల్లించాలి!

అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు డిమాండ్.. తహశీల్దార్

కార్యాలయం ఎదుట ధర్నా, వినతిపత్రం సమర్పణ

కారేపల్లి, అక్టోబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్): వర్షాభావంతో పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన కారేపల్లి మండల రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కరువు పరిస్థితులపై బుధవారం రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కరువు మండలంగా ప్రకటించి చేతులు దులుపుకుంటే సరిపోదని, క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాలు లేక పంటలు ఎండిపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు నష్టపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను గుర్తించి తక్షణ పరిహారం అందించడంతోపాటు గ్రామీణ పేదలకు అండగా నిలవాలని కోరారు. ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పరిహారం ఇవ్వాలి: వర్షాభావంతో పంటలు వేయని భూములకు ఎకరానికి రూ.30 వేల చొప్పున, ఎండిపోయిన వాణిజ్య పంటలకు ఎకరానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితులతో ప్రజలు ఆకలితో అలమటించకుండా రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. బావుల కింద సాగవుతున్న కొద్దిపాటి పంటలనైనా కాపాడేందుకు ఎలాంటి కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను తక్షణమే రైతులకు అందించి పంటలను రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరువు కారణంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గుగ్గిలోతు తేజ నాయక్, పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి, రాకేష్, సక్రు, రంగయ్య, శ్రీను, అనసూయ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు సమన్యాయం చేయాలి

నష్టపరిహారంలో వ్యత్యాసం సహించేది లేదు.. గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులను అడ్డుకుంటాం తల్లోజు ఆచారి..

ఈ నెల 31న ఆమనగల్లు ప్రాంతంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లింపుల్లో వ్యత్యాసం చూపకుండా సమన్యాయం చేయాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే రహదారి నిర్మాణ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. మరోవైపు, గిరిజన సమాజ అభ్యున్నతితో పాటు పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమనగల్లు బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో, రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రీన్‌ఫీల్డ్ రహదారి 330 ప్రాజెక్టులో భాగంగా రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆమనగల్లు వరకు చేపడుతున్న నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం విషయంలో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. కడ్తాల్ మండలంలో ఎకరాకు ప్రభుత్వ ప్రాథమిక భూమి విలువ రూ.13,12,500 ఉండగా, అక్కడి రైతులకు రూ.55,56,400 నష్టపరిహారం చెల్లించినట్లు ఆచారి తెలిపారు. అదే విలువ ఉన్న ఆమనగల్లు శివారులోని సాకిబండ తండా గిరిజన రైతులకు ఎకరాకు రూ.37,04,255 మాత్రమే పరిహారంగా నిర్ణయించారని ఆరోపించారు. ఒకే ప్రాథమిక భూమి విలువ ఉన్నప్పుడు పరిహారంలో వ్యత్యాసం ఎందుకు చూపిస్తున్నారని ప్రశ్నించారు. సాకిబండ తండా రైతులకు కూడా కడ్తాల్ రైతులతో సమానంగా ఎకరాకు రూ.55,56,400 పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. గిరిజన రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని, అవసరమైతే ధర్నాలు చేపడతామని స్పష్టం చేశారు. న్యాయమైన పరిహారం అందించే వరకు తమ భూముల్లో రహదారి నిర్మాణ పనులను అనుమతించబోమని రైతులు చెబుతున్నారని తెలిపారు. గిరిజన కుటుంబాలకు భూములే జీవనాధారమని, వారికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 31న గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ నెల 31న కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా గిరిజన మోర్చా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని గిరిజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ కందెరు హరి ప్రసాద్, ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సైలాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెక్కల లక్ష్మణ్, రైతులు బోడ్యి నాయక్, రవి రాథోడ్, శివరాం, మణిపాల్, రాజేందర్, ప్రశాంత్ నాయక్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

రక్తదానం ప్రాణదానంతో సమానం:

జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్

వికారాబాద్ లోకల్ గైడ్ జిల్లా బ్యూరో ప్రతినిధి : పోలీస్ ఫ్లాగ్ డే (అమరవీరుల సంస్మరణ దినోత్సవం): సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం కొండ బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో భారీ ఎత్తున మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం స్వచ్ఛందంగా రక్తదానం చేసిన దాతలను అభినందించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణాస్తుల రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ అమరులైన పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలకు అనుగుణంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని జిల్లా పోలీస్ శాఖ తెలిపింది.

ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ప్రసంగం:

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... "విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం పోరాడి అమరులైన పోలీసు వీరుల త్యాగాలు వెలకట్టలేనివి. వారి త్యాగాలను స్మరించుకోవడం అంటే కేవలం నివాళులు అర్పించడం మాత్రమే కాదు; వారు ఆశించిన సురక్షితమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. రక్తదానం గొప్ప మానవతా సేవ అని పేర్కొంటూ... ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు సకాలంలో రక్తం అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్య పరిస్థితులు అనుకూలంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సూచించారు. పోలీస్ శాఖ కేవలం భద్రతకే కాకుండా సమాజ సంక్షేమానికి కూడా నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

467 యూనిట్ల రక్తం సేకరణ : ఈ మెగా రక్తదాన శిబిరంలో వివిధ కళాశాలల విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరమే రక్తసేకరణ చేపట్టారు. ఈ శిబిరంలో మొత్తం 467 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేసిన దాతలకు ఎస్పీ గారు ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే కార్యక్రమ విజయవంతానికి సహకరించిన వైద్య సిబ్బంది, రక్తదాతలకు, స్వచ్ఛంద సంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

హాజరైన ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ప్రతినిధులతో పాటు వికారాబాద్, తాండూరు ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా (ఐపీఎస్), వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, మోమిన్ పేట్ సీఐ వెంకట్, ధరూర్ సీఐ రఘు రాములు, తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్, కరణ్ కోట్ సీఐ ప్రవీణ్ కుమార్, పలువురు ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

1వ తేదీన ఆదిలాబాద్ పట్టణంలో జరిగే రైతు గర్జన సభను విజయవంతం చేయాలి

– బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా భరోసా ఇవ్వడానికే రైతు గర్జన సభకు కేటీఆర్ హాజరవుతున్నారు

డైట్ గ్రౌండ్ సందర్శన

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 28 : ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం పట్ల వారికి భరోసా కల్పించడానికి మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరిక మేరకు నవంబర్ 1వ తేదీన ఆదిలాబాద్ డైట్ కాలేజి మైదానంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే రైతు గర్జన సభకు కేటీఆర్ గారు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రైతు గర్జన సభకు సంభందించి హలొ రైతు ఛలో ఆదిలాబాద్ పోస్టర్ ను మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ విప్ బాల్క సుమన్ గార్లతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... రైతుల ఆత్మహత్యలు ఆగాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆనాడు ఎదిరించి రాష్ట్రం సాధించిన రైతు కేసీఆర్ గారు రైతులకు అండగా నిలిచి వారిని రాజు చేశారు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరగడం బాధాకరమని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను కేటీఆర్ కలవనున్నారన్నారు. అనంతరం డైట్ మైదానాన్ని సందర్శించి పనులని పరిశీలించారు. జిల్లాలోని ప్రతీ రైతు నవంబర్ 1వ తేదీన రైతు గర్జన సభకు హాజరుకావలన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

అధునాతన ఎండోస్కోపీ చికిత్సలకు మరింత చేరువలో వైద్య సేవలు

ఏఐజీ హాస్పిటల్స్, బోస్టన్ సైంటిఫిక్ మధ్య మూడేళ్ల ఒప్పందం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి) : అధునాతన గ్యాస్ట్రోఇంటెస్టినల్ (జీఐ) వైద్య చికిత్సలను మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, దేశవ్యాప్తంగా వైద్యుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్స్, బోస్టన్ సైంటిఫిక్ సంస్థలు కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. మినిమల్లీ ఇన్వేసివ్ గ్యాస్ట్రోఇంటెస్టినల్ చికిత్సల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు మూడేళ్ల ఒప్పందంపై సంతకాలు చేశాయి.ఈ ఒప్పందంలో భాగంగా ప్రతి సంవత్సరం అధునాతన థెరప్యూటిక్ ఎండోస్కోపీలో వైద్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎండోస్కోపిక్ రెట్రోగ్రేడ్ కోలాంజియోప్యాంక్రియాటోగ్రఫీ (ఈఆర్‌సీపీ), కోలాంజియోస్కోపీ, ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ (ఈయూఎస్), ఎండోలుమినల్ సర్జరీ వంటి ఆధునిక వైద్య విధానాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. తరగతి గది బోధనతో పాటు ప్రత్యేక నైపుణ్య ప్రయోగశాలలు, ప్రత్యక్ష ప్రాక్టికల్ శిక్షణ, వైద్య ప్రక్రియల పరిశీలన, డిజిటల్ లెర్నింగ్, మెంటర్‌షిప్ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఎండోస్కోపీ సేవల్లో కీలక పాత్ర పోషించే టెక్నీషియన్లు, నర్సింగ్ సిబ్బందికి కూడా శిక్షణ అవకాశాలు కల్పించనున్నారు.ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్, చీఫ్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, అధునాతన వైద్య చికిత్సలు ప్రధాన నగరాలకే పరిమితం కాకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లో పనిచేస్తున్న వైద్యులకు ప్రాయోగిక శిక్షణ, నిరంతర మార్గదర్శకత్వం అందించడం ద్వారా ఆయా ప్రాంతాల రోగులకు కూడా ప్రత్యేక వైద్య సేవలు చేరువవుతాయని తెలిపారు.బోస్టన్ సైంటిఫిక్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ (ఎండోస్కోపీ) డాక్టర్ బ్రయాన్ దంకిన్ మాట్లాడుతూ, వైద్యుల అనుభవం, శాస్త్రీయ పరిశోధనలు, ఆధునిక సాంకేతికత సమన్వయంతో రోగుల సంరక్షణను మరింత మెరుగుపరచవచ్చని అన్నారు. బోస్టన్ సైంటిఫిక్ ఏపీఏసీ గ్రోత్ మార్కెట్స్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ మదన్ కృష్ణన్ మాట్లాడుతూ, వైద్య సాంకేతికతలో పురోగతికి అనుగుణంగా వైద్యుల విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం తమ లక్ష్యమని తెలిపారు.ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ఇప్పటికే కొనసాగుతున్న శిక్షణ సహకారాన్ని మరింత విస్తరించనున్నారు. వార్షిక శిక్షణ ప్రణాళికతో పాటు కార్యక్రమాల పురోగతిని సమీక్షించే విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా దేశవ్యాప్తంగా అధునాతన థెరప్యూటిక్ ఎండోస్కోపీ సేవలకు అవసరమైన నైపుణ్యం కలిగిన వైద్య బృందాలను అభివృద్ధి చేయడంతో పాటు, ప్రత్యేక గ్యాస్ట్రోఇంటెస్టినల్ చికిత్సలను రోగులకు మరింత చేరువ చేయాలని రెండు సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.సమాచారం కోసం: శివ చిట్ల -- 9849282502.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

కల్లూరు పట్టణం 28:, : లోకల్ గైడ్ : కల్లూరు పట్టణంలోని ఎ=ఖ ఫంక్షన్ హాల్‌లో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు మరింత సేవలందించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, కల్లూరు మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జునరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉస్మాన్ అలీ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, సత్తుపల్లి నియోజకవర్గం చీఖ× అధ్యక్షులు అర్వపల్లి సందీప్ గౌడ్,వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంఘీభావం

20 ఏళ్లుగా సేవలందిస్తున్న ఉద్యోగులకు న్యాయం చేయాలి

-- మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు కల్పించాలి

ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటాం - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 28 : ఆదిలాబాద్ జిల్లా ణవీనూ కార్యాలయం ఎదుట గత 16 రోజుల నుంచి చీనవీ జీూజ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ (చీనవీ) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో చీనవీ ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా కీలక పాత్ర పోషిస్తున్నారని, అయినప్పటికీ 2022 తర్వాత వారికి ఎలాంటి ఇంక్రిమెంట్లు మంజూరు కాకపోవడం బాధాకరమన్నారు. ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని కోరారు. చీనవీ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భరోసా ఇచ్చారు. ఉద్యోగులు అధైర్యపడవద్దని, వారి హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం...

జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన

క్షేత్ర స్థాయిలోని ప్రతి సమస్యను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలి

ఈఆర్ఓ లతో ఎలక్టోరల్ రోల్ పై సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్

కూసుమంచి, అక్టోబర్- 28: లోకల్ గైడ్: ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన తెలిపారు.బుధవారం కూసుమంచి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఈఆర్ఓ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన మాట్లాడుతూ ఎలక్టోరల్ తయారు ఎన్నికల ముఖ్య ఘట్టమని అన్నారు. ఎలక్టోరల్ ప్రక్రియలో స్వీకరించిన ఫారం 6, 6 ఏ, 7, 8 ల పరిష్కార ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారి, ఈఆర్ఓ ల తనిఖీలు చేయాలన్నారు. ఎన్ఆర్ఐ ల నుండి వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. బూత్ స్థాయి అధికారులతో డోర్ టు డోర్ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సవరణలు ఎలక్టోరల్ రోల్ చేయాలన్నారు. రోల్ డాటా బేస్ లో మార్క్ డ్ ఓటర్ల గుర్తింపు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక చేర్పులు, అత్యధిక తొలగింపులు చేసిన 20 పోలింగ్ కేంద్రాలను ప్రతి నియోజకవర్గంలో పునఃపరిశీలన చేయాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ సక్రమంగా చేయాలన్నారు. హియరింగ్ ప్రక్రియకు తగిన సమయం ఇవ్వాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి రికార్డు భద్రపరచాలన్నారు. సరిహద్దు జిల్లాల వద్ద ద్వంద నమోదులు తనిఖీ చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీపై దృష్టి పెట్టాలన్నారు. ప్రింట్ అయి వచ్చిన కార్డులను సంబంధిత ఓటర్లకు చేరేలా చూడాలన్నారు. యువ ఓటర్ల నమోదు పట్ల దృష్టి సారించాలన్నారు. ఓటర్ల ఫిర్యాదుల పరిష్కారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఖచ్చితమైన ఎలక్టోరల్ రోల్ రూపకల్పనకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ తెలిపారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 5 శాసనసభ నియోజకవర్గాలు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఉన్నాయని, దీనికి సంబంధించి 29 మంది ఏఈఆర్ఓలు, 88 మంది అదనపు ఏఈఆర్ఓలు, 148 మంది సూపర్‌వైజర్లు, 1,479 మంది బీఎల్ఓలు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య 10,85,927 ఉండగా, జెండర్ రేషియో 1069గా, ఈపీ రేషియో 688గా నమోదైందని, అలాగే ఎపిక్ కవరేజ్ 99.99% పూర్తయిందని వివరించారు. జిల్లాలో 18-19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లు 11,596 మంది, 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 9,111 మంది, 23,588 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ద్వారా అదనంగా 19 కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1,479కు చేరిందని తెలిపారు.ఎలక్టోరల్ రివిజన్ లో 53 దరఖాస్తులు ఎన్ఆర్ఐ ల నుండి అందాయన్నారు. ఫారం 6 లు 2042, ఫారం 6 ఏ లు 41, ఫారం 7 లు 153, ఫారం 8 లు 1936 మొత్తంగా 4172 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, పరిష్కారానికి చర్యలు వేగవంతం చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎస్డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర, ఎన్నికల డిటి అన్సారీ, నాయబ్ తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

మాడ్గుల్ యువతకు ఉద్యోగ అవకాశాలు

సుంకిరెడ్డి ఆధ్వర్యంలో 26వ జాబ్ డ్రైవ్..

217 మందికి ఇంటర్వ్యూలు పూర్తి

400 మందికి పైగా హాజరు.. గ్రామీణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపడుతున్న ఉద్యోగ కల్పన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం మాడుగుల మండల కేంద్రంలోని శ్రీ వాసవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 26వ ఉద్యోగ నియామక శిబిరానికి యువత నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి 400 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరుకాగా, అర్హత కలిగిన 217 మందికి ఇంటర్వ్యూ ప్రక్రియ పూర్తయింది. ఎంపిక ప్రక్రియలో భాగంగా వీరికి విడతలవారీగా నియామకాలు చేపట్టనున్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ ప్రతినిధులు, మానవ వనరుల విభాగం సిబ్బంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. గ్రామీణ యువతకు ఉద్యోగాలే లక్ష్యంఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువత ఉన్నప్పటికీ, సరైన ఉద్యోగ సమాచారం, సంస్థలతో పరిచయాలు లేకపోవడంతో అనేక అవకాశాలను కోల్పోతున్నారని అన్నారు. అలాంటి యువతకు వివిధ సంస్థలను నేరుగా పరిచయం చేసి, వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఐక్యత ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్హతలతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఒక యువకుడు ఉద్యోగం సాధిస్తే అతని కుటుంబ ఆర్థిక పరిస్థితిలోనూ మార్పు వస్తుందని, యువత ఆర్థిక స్వావలంబన సాధించి కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉద్యోగ నియామక శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్థానికంగానే ఇంటర్వ్యూలు నిర్వహించడంపై హర్షంమాడుగుల మండలంలోనే ఉద్యోగ నియామక శిబిరం నిర్వహిం వివిధ సంస్థల ప్రతినిధుల ద్వారా అవకాశాలు కల్పించడంపై యువత హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతంలోనే ఇంటర్వ్యూలకు హాజరయ్యే అవకాశం కల్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఇలాంటి శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ సంస్థ ప్రతినిధి ఎల్.ఎన్. కౌశిక్, మానవ వనరుల విభాగం బృందం, ఫౌండేషన్ మండల ఇన్‌చార్జి సూదిని జైపాల్ రెడ్డి, పరిసర గ్రామాల సర్పంచ్ శ్రీను నాయక్, వార్డు సభ్యులు సైదులు, దర్శన్, సైదమ్మ, జంగయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నాగిళ్ల శివ, ఎరుకలి శివ, సుధాకర్, యూసఫ్, మణికుమార్, శివకుమార్, కెంచె శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లి

షాద్ నగర్ అసెంబ్లీలో పాఠశాలల అభివృద్ధికి రూ.14.98 కోట్లు..

అన్ని మండలాలలో పాఠశాలలకు అదనపు గదులు..

షాద్ నగర్ మీడియా సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

(లోకల్ గైడ్ షాద్ నగర్) : రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే విద్యారంగానికి పెద్దపీట వేయడం అత్యంత అవసరమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. విద్యతోనే వ్యక్తి వికాసం, కుటుంబ పురోగతి, సమాజ అభ్యున్నతి, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విజ్ఞానవంతులైనప్పుడే సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని అభిప్రాయపడ్డారు. షాద్ నగర్ నియోజకవర్గానికి కేవలం పాఠశాలల అభివృద్ధి నిమిత్తం రూ.14.98 ఓట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు.షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి విద్యార్థికి విజ్ఞాన కాంతులు అందించాలని ఉద్దేశంతో విద్యాశాఖను తన వద్దనే ఉంచుకొని ప్రగతి కాంతులు అందించే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే గతంలో షాద్ నగర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల, పలు ఉన్నత పాఠశాలలకు అభివృద్ధి నిధులు అందజేసిన ఆయన ప్రస్తుతం పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు కేజీబీవీ పాఠశాలకు 21 గదుల నిమిత్తం రూ.3.50 కోట్లు, చౌదరిగుడా జడ్.పి.హెచ్.ఎస్ కు ఐదు గదుల నిమిత్తం రూ. 54 లక్షలు మంజూరు చేశారు. ఇదే మండలంలో రావిర్యాల, జాకారం పాఠశాలలకు చెరో నాలుగు గదుల చొప్పున 8 గదులు మంజూరు చేయగా, వీటికి కోటి ఎనిమిది లక్షలు కేటాయించారు. ఇక కొత్తూరు మండలంలో కుమ్మరిగూడ పాఠశాలకు రెండు అదనపు గదులు, నందిగామ మండలంలో నందిగామ జిల్లా పరిషత్ కు 5 గదులు, శ్రీనివాసులు గూడ పాఠశాలకు రెండు గదులు, అంతిరెడ్డి కూడా పాఠశాలకు రెండు గదులు, మామిడిపల్లి పాఠశాలకు నాలుగు గదులు మంజూరు చేశారు. కేశంపేట మండలంలో జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ కు 5 అదనపు గదులు మంజూరు చేశారు. ఇక మొత్తం గా మరుగుదొడ్ల వసతులు లేని పాఠశాలలను గుర్తించి 38 టాయిలెట్స్ మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఇవి కాకుండా కమ్మదనం గురుకుల పాఠశాల కోసం రూ. 10 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు.



ప్రగతి వెలుగులు ఇలా..

నియోజకవర్గ మొత్తానికి నాబార్డు ద్వారా 90 అదనపు గదులు మంజూరు చేశారు. ఇందులో ఫరూక్ నగర్ మండలానికి సంబంధించి ఫరూక్ నగర్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ కు రూ. 70 లక్షలతో ఐదు గదులు, ఇక్కడి బాలుర ఉన్నత పాఠశాలకు కూడా 70 లక్షలతో 5 అదనపు గదులు మంజూరు చేశారు. అదేవిధంగా ఉర్దూ జడ్పీహెచ్ఎస్ కు రూ. 95 లక్షలతో ఏడు అదనపు గదులు మంజూరయ్యాయి. మండలంలోని కిషన్ నగర్ గ్రామానికి 30 లక్షలతో రెండు అదనపు గదులు, స్థానిక ఆర్టీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు 40 లక్షలతో మూడు గదులు, ఫరూక్ నగర్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలకు 27 లక్షలతో రెండు గదులు మంజూరైనట్లు వెల్లడించారు. ఇక కొందరు మండలంలో మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ కు ఆరుగదులకు రూ. 96 లక్షలు, ఆగిర్యాల ఎంపీపీ ఎస్ కు నాలుగు గదుల నిమిత్తం 54 లక్షలు మంజూరు చేశారు. ఇక జిల్లేడు చౌదరిగుడా మండలంలో రెండు అదనపు గదులు, నందిగామ మండలంలో నందిగామ జిల్లా పరిషత్ కు 5 గదులు, శ్రీనివాసులు గూడ పాఠశాలకు రెండు గదులు, అంతిరెడ్డి కూడా పాఠశాలకు రెండు గదులు, మామిడిపల్లి పాఠశాలకు నాలుగు గదులు మంజూరు చేశారు. కేశంపేట మండలంలో జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ కు 5 అదనపు గదులు మంజూరు చేశారు. ఇక మొత్తం గా మరుగుదొడ్ల వసతులు లేని పాఠశాలలను గుర్తించి 38 టాయిలెట్స్ మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఇవి కాకుండా కమ్మదనం గురుకుల పాఠశాల కోసం రూ. 10 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు.

గ్రామాలకు ఐమాస్ట్ వెలుగులు..

సర్పంచుల విజ్ఞప్తి మేరకు బూర్గుల,కడియాల కుంట తండా,కాశిరెడ్డి గూడ, చింతగూడ, నేరెళ్ల చెరువు, కుందేళ్ళ కుంట గ్రామాలలో 13 ఐమాస్ట్ లైట్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. కేశంపేట మండలంలో సంగెం, పుట్టోని గుడా, ఎక్లాస్ ఖాన్ పేట, బైర్యాన్ పల్లి, మంగలిగూడ గ్రామాలకు 20 ఐమాస్టు లైట్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, చౌదరిగుడా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎస్సీ సెల్ చైర్మన్ జంగారీ రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రెండెళ్లి

రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్ 2026 కు ఎంపికైన నల్గొండ జిల్లా బృందం

అభినందించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ .

నల్లగొండ. ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్ 2026 నల్గొండ జిల్లా నుంచి నోడల్ ఆఫీసర్ మహమ్మద్ అక్బర్ ఆలీ మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యం గా రాష్ట్రీయ ఏక్తా దివస్ 2026 వేడుకల్లో భాగంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో ఉన్న 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' వద్ద సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించనున్నారు. అక్కడ జరిగే రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్ 2026 కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నల్గొండ జిల్లా నుంచి స్టూడెంట్స్, , ప్రొఫెషనల్స్ ,పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ పదిహేను మంది ఎంపిక కాగా మరో ఇద్దరిని స్పెషల్ ఇన్వైటీస్ గా ఎంపిక చేశారు. నర్సింగ్ కోటయ్య అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ హిస్టరీ, నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) నల్గొండ నుంచి, ఆవుల సుందరాల చినకాపర్తి నల్గొండ నుంచి ఎంపికయ్యారు. వీరు 31-10- 2026 న గుజరాత్ లోని కేవడియా, ఏక్తా నగర్ లో జరిగే రాష్ట్రీయ ఏక్తా దివస్ కు ప్రత్యేక ఆహ్వానితులుగా(స్పెషల్ ఇన్విటీస్ గా) హాజరుకానున్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపికైనటువంటి వీరిని నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ పవార్ గారు, నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ అభినందించారు.

రాష్ట్ర స్థాయికి ఎన్నం సత్యనారాయణ గుప్తా..

రేషన్ డీలర్ల సంఘం జాయింట్ సెక్రటరీగా నియామకం!

మిడ్జిల్ అక్టోబర్ 28(లోకల్ గైడ్): మహబూబ్‌నగర్ జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్తాకు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు లభించాయి. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఆయన నియమితులయ్యారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ తాలూకా ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన రాష్ట్ర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా రేషన్ డీలర్ల సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్తూ, వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎన్నం సత్యనారాయణ గుప్తాకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించడంపై జిల్లా రేషన్ డీలర్లలో హర్షం వ్యక్తమైంది. జిల్లా స్థాయిలో ఆయన అందిస్తున్న సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించిందని పలువురు డీలర్లు అభిప్రాయపడ్డారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన ఇబ్బందులు, గౌరవ వేతనం, కమీషన్లు, సరుకుల పంపిణీలో ఎదురయ్యే సమస్యలు, డీలర్ల సంక్షేమం వంటి అంశాలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని డీలర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నాయకుడికి రాష్ట్ర కార్యవర్గంలో బాధ్యతలు దక్కడం పట్ల జిల్లా, మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు, సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నం సత్యనారాయణ గుప్తాకు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయిలో డీలర్ల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, డీలర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని సంఘం వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు సిఓఈ విద్యార్థి...

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ 6వ తరగతి విద్యార్థి వేల్పుల రిషి జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్13మినీ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్ బాల్ చాంపియన్షిప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బెస్ట్ ఆల్ రౌండ్ ప్లేయర్ గా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కిరణ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్,కోచ్ లు జిశాన్,అంజని ప్రసాద్, ప్రిన్సిపల్,పిఈటిలు శుభాకాంక్షలు తెలిపారు.జాతీయస్థాయి పోటీల్లోను రాణించాలని వారు ఆకాంక్షించారు.

రిమ్స్‌లో మృతి చెందిన గర్భిణి సునీత కవల పిల్లలు మృతి చెందడంతో వారి కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్ గారిని కోరిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ .

సునీత కుటుంబానికి అండగా ఉంటాం: కలెక్టర్ రాజర్షి హామీ

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 28: ఆదిలాబాద్: ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గర్భిణి బోర్కర్ సునీత,ఆమె కడుపులోని కవల శిశువులు మృతి చెందిన ఘటనపై జిల్లా కలెక్టర్ రాజర్షి స్పందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చి భరోసా కల్పించారు. ఈ ఘటనపై టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్,బాధిత కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వైద్యులు,విధుల్లో ఉన్న సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఈ విషాదం చోటుచేసుకుందని కుటుంబ సభ్యులు ఆరోపించగా,ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో సునీత ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందడం,ఆమె కడుపులోని కవల శిశువులు కూడా మృతి చెందడం అత్యంత బాధాకరమని దుర్గం శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ రాజర్షి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చే అంశంపై చర్యలు తీసుకుంటామని,సునీత ఎనిమిదేళ్ల కుమార్తె చదువుల ఖర్చులను ప్రభుత్వం భరించేలా సంబంధిత రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడతామని తెలిపారు. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు అవసరమైన సహాయం అందించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక వచ్చిన అనంతరం నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత వైద్యులు, విధుల్లో ఉన్న సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బాధిత కుటుంబానికి సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ రాజర్షి గారికి టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్, దళిత జేఏసీ అధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞాశీల్, పీఎస్ఎస్ఓ జాడి వెంకటేష్, బోర్కర్ రాజ్ కుమార్, జాడి రాజేశ్వర్, బండారి పోశన్నతో పాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మానవ హక్కుల కేసుల పట్ల నల్గొండ జిల్లా యంత్రాంగం స్పందన భేష్.

గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో గణనీయంగా తగ్గిన హెచ్ఆర్సీ కేసులు.

జిల్లా అధికార యంత్రాంగం కృషి వల్ల కేసులు తగ్గాయి.

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .: గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నల్గొండ జిల్లా నుండి అతి తక్కువ సంఖ్యలో మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదులు వచ్చాయని, కేసుల సంఖ్య బాగా తగ్గిందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సందర్శనలో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు,ఐ సి యు, యు డి ఐ డి కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను,రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద మీడియా ప్రతినిధులతో హెచ్ఆర్సీ చైర్ పర్సన్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో అధికారులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారని, ఈ సంవత్సరం ఇప్పటివరకు కేవలం 5 కేసులు మాత్రమే హెచ్ఆర్సీకి వచ్చాయని, వాటికి కూడా వెంటనే స్పందించి రికార్డులను సమర్పించారని, గత సంవత్సరం 45 నుండి 50 కేసులు రాగా ఒక్క కేసుకు తప్ప తక్కిన అన్నిటికి జిల్లా అధికార యంత్రంగం స్పందించి పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో ఇదివరకు 17వేల కేసులు పెండింగ్ లో ఉండేవని, వాటిలో 15000 కు పైగా కేసులను పరిష్కరించడం జరిగిందని ,ప్రతిరోజు 40 నుండి 50 కేసులు కమిషన్ కు వస్తున్నాయని, ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, భూములకు సంబంధించిన విషయాలు, సీనియర్ సిటిజన్స్ కేసులు,పోలీసు ,రెవెన్యూ తదితర ఇతర కేసులు వస్తున్నట్లు చెప్పారు. కమిషన్ కు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను కమిషన్ కు పిలిపించి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఫిర్యాదుల స్వీకరణలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లాలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదుల ను స్వీకరించడమే కాకుండా ,ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి అత్యవసర విభాగం, ఐసీయూ, యు డి ఐ డి తదితర విభాగాలను సందర్శించడం జరిగిందని, నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజు 1200 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారని, 700 మంది ఇన్ పేషెంట్ల సామర్థ్యం ఆసుపత్రిలో ఉందని, ప్రతి నెల 800 ప్రసవాలు జరుగుతున్నాయని, వీటిలో 60 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతుండగా, 40 శాతం సిజేరియన్ అవుతున్నాయని నూటికి నూరు శాతం సాధారణ ప్రసవాలు అయ్యేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఈ విధంగా అందరినీ చైతన్యం చేయాలని ఆయన కోరారు.దీనివల్ల మహిళలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ,ఎలాంటి ఇబ్బంది కలగదని సాధ్యమైనంతవరకు సిజేరియన్ ఆపరేషన్లు చేయకూడదని ,అత్యవసరమైతే తప్ప సిజేరియన్ చేయాలని డాక్టర్లకు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందుతాయని, మంచి విద్యను అభ్యసించిన నాణ్యమైన డాక్టర్లు ఉంటారని, అన్ని సౌకర్యాలు అందుతాయని తెలిపారు. విద్య, ఆరోగ్యాన్ని ప్రజలకు ఇవ్వగలిగితే అదే మనం సమాజానికి చేసే పెద్ద సేవ అవుతుందని, విద్య ,ఆరోగ్యం అందరికీ అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు . నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఉన్నారు .

వడ్డీ వ్యాపారులపై కొరడా ఝులిపించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

జిల్లా వ్యాప్తంగా 13 మండలాలలో 25 బృందాలచే ఆకస్మిక దాడులు.

జిల్లాలో 18 కేసుల నమోదు.

వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, స్టాంప్ పేపర్లు, చెక్కులు, రిజిస్టర్లు, స్థలాల దాక్యుమెంట్స్ స్వాధీనం.

ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, రూరల్, బోథ్, బేల, ఉట్నూర్, ఇచ్చోడా, నార్నూర్, గుడిహత్నూర్, నేరడిగొండ, జైనథ్ మండలాలలో ఏకకాలంలో ఆకస్మిక దాడులు.

అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక.

లైసెన్సు లేని వడ్డీ వ్యాపారస్తులపై కఠిన చర్యలు.

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 28 : రైతులు, అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కఠినంగా వ్యవహరిస్తూ, జిల్లాలో ఏకకాలంలో 13 మండలాలలో 25 బృందాలచే ఆకస్మిక దాడి నిర్వహించడం జరిగింది. ప్రజల వద్ద వడ్డీ పేరుతో వారి నడ్డి విరుస్తూ ప్రజల రక్తాన్ని పిండి పీలుస్తున్న అక్రమ వ్యాపారస్తుల గుండెల్లో ప్రశాంతత లేకుండా జిల్లా ప్రజలకు న్యాయం చేసే విధంగా జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ వ్యాపారాలు నిర్వహించకుండా కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తూ వారి ఆటలను కట్టడి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలను రూపుమాపడమే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ప్రధమ లక్ష్యం. ఆదిలాబాద్ జిల్లాలో మంగళవారం ఏకకాలంలో 13 మండలాలలో 25 బృందాలచే దాడులు నిర్వహించగా 18 కేసుల నమోదు అయినట్లు వివరించారు. వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, బ్యాంకు చెక్కులు, రిజిస్టార్లు, స్థలాల ఇళ్ళ డాక్యుమెంట్లు, వంటి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్రజల అవసరాలకు అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో 3 కేసులు నమోదు. ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో 3 కేసు నమోదు.

మావల పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులు నమోదు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో 1 కేసులు నమోదు. జైనథ్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు. బేల పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు. బోథ్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు. ఉట్నూర్ పోలీస్ స్టేషన్ నందు 2 కేసులు నమోదు. గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు. నార్నూర్ పోలీస్ స్టేషన్ నందు 1 కేసు నమోదు. నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు 1 కేసు నమోదు. కేసులు నమోదు అయిన వారిపై ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో సెక్షన్ 3 (5)(ఎ) తెలంగాణ ఏరియా మనీ లెండర్స్ ఆక్ట్ 1349 కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

వారి వివరాలు

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 1. ఎస్ కే సాజిద్ ఏ సాజిత్ గౌడ్ ం/శీ అక్బర్ 2. ఎర్రోజు కేశవ్ ం/శీ ఎర్రోజు రమణయ్య, బంగారు షాప్ యజమాని. 3. ఓరగంటి రఘు, కొలిపుర. ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలో 1. టాపిక్ అహ్మద్ ఏ జన్ను. 2. షేక్ అక్బర్ ం/శీ షేక్ సద్దాం మావల పోలీస్ స్టేషన్ పరిధిలో 1. దుర్గా శేఖర్ రెడ్డి 2. దాసరి నరోత్తం 3. చిట్టి రాజేశ్వర్ 4. షేక్ ఆసిఫ్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు. 1. అజయ్ కుమార్ గాధ్సే, రాంపూర్. జైనథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1. ఆత్మకూరు అమరేందర్ ం/శీ నారాయణ. బేల పోలీస్ స్టేషన్ పరిధిలో 1. కార్తీక్ బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో1. ఈ రమేష్, సాయి నగర్, బోథ్. ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో1. సాయి రెడ్డి, దంతనపల్లి.2. ఇప్ప సంతోష్. నేరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 1. కలాలి వెంకటరమణ, వడూర్. నార్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1. అరే అశ్విని, గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1. కేంద్రీ రాహుల్, మన్నూరు.

ప్రజలకు సేవలు అందించడమే పరమ అవధిగా అధికారులు పనిచేయాలి

రాష్ట్రవ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. : ప్రజలకు సేవలు అందించడమే పరమావధిగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అన్నారు. ఇందుకు అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,జిల్లా అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు.రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కేసుల పట్ల నల్గొండ జిల్లా యంత్రాంగం తక్షణ స్పందనకు ఆయన యంత్రాంగాన్ని, అధికారులను అభినందించారు.హెచ్ ఆర్ సి కి జిల్లా వ్యాప్తంగా, అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల అధికారుల సహకారం బాగుందని ప్రశంసించారు.రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ విద్య, వైద్యం, భూములు, సీనియర్ సిటిజన్స్ ,పోలీస్,రెవెన్యూ తదితర కేసులతోపాటు , సుమోటో కింద కొన్ని కేసులను స్వీకరించి పరిష్కరించడం జరుగుతున్నదని తెలిపారు.విద్య, వైద్యం, ఆరోగ్యం విషయంలో తమ వద్దకు అనేక రకాల కేసులు వస్తున్నాయని, అయితే ప్రభుత్వం ద్వారా ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ అత్యవసర కేసులు ప్రభుత్వాసుపత్రులకు ఎక్కువగా వస్తున్నాయని, విద్యకు సంబంధించి ఫీజు రియింబర్స్మెంట్, ఉపకార వేతనాల మంజూరు, విద్యాసంస్థలు విద్యార్థులకు ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇవ్వకపోవడం, రెవెన్యూ ,పోలీస్ కు సంబంధించిన చిన్న చిన్న కేసులు వస్తున్నప్పటికీ అధికారులు తక్షణమే స్పందించి వాటికి సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పిస్తున్నారని తెలిపారు. కొన్ని విద్యాసంస్థల్లో ఫీజులు చెల్లించనందున, స్కాలర్షిప్ రానందున విద్యార్థులకు వారి ఒరిజినల్ దృవపత్రాలను, బోనఫైడ్ సర్టిఫికెట్లను యాజమాన్యాలు ఇవ్వని కేసులు హెచ్ఆర్సికి వస్తున్నాయని, అలాంటి కేసుల విషయంలో సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాన్ని, విద్యాశాఖ అధికారులను హెచ్ఆర్సీకి పిలిపించి సమస్యను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా హెచ్ఆర్సీకి వచ్చే కేసుల సంఖ్య తగ్గిందని, ప్రత్యేకించి విద్యాసంస్థలకు సంబంధించిన సంఖ్య తగ్గిందని ,అయితే ప్రభుత్వం విద్యా హక్కు చట్టం తీసుకువచ్చిన దృష్ట్యా విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం ,విద్య సంస్థలపై ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత సంవత్సరం నల్గొండ జిల్లా కు సంబంధించి మానవ హక్కుల కమిషన్ కు 45 కేసులు రాగా, వాటన్నిటికీ స్పందించడమే కాకుండా మానవ హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు వాటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు కేవలం 5 కేసులు మాత్రమే నమోదు అయ్యాయని వాటిలో 4 కేసులు పరిష్కరించడం జరిగిందని వెల్లడించారు.విద్యాసంస్థలలో విద్యార్థులు కలుషిత ఆహారం బారిన పడకుండా ఉండేందుకుగాను అన్ని విద్యాసంస్థల్లో, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో కూడా ఆహార భద్రత కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిపై ప్రతినెల నివేదికలు తెప్పించుకుంటున్నామని, అంతేగాక మండల ప్రత్యేక అధికారులతో ప్రతివారం సమీక్షిస్తున్నామని, ఎక్కడైనా బియ్యం లేదా కూరగాయలు ఇతర ఆహార పదార్థాలకు సంబంధించిన వంట సామాగ్రి బాగాలేనట్లయితే తక్షణమే మారుస్తున్నామని, మండల ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా హాస్టల్లు సందర్శిస్తున్నారని కలెక్టర్ వివరించారు .సీనియర్ సిటిజన్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడమే కాకుండా, కొన్ని కేసుల్లో ఆర్డీవోలు జడ్జిమెంట్ కూడా ఇస్తున్నారని, బాధితులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ విచారణకు వచ్చిన కేసులు అన్నిటికీ నిబంధనల ప్రకారం తక్షణ సేవలు అందించేందుకు పోలీసు యంత్రాంగం కృషి చేస్తున్నదని, మానవ హక్కుల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ వారి వారి శాఖల ద్వారా నిర్వహిస్తున్న హాస్టళ్లు, విద్యాసంస్థల లో విద్యార్థులకు ఇస్తున్న సౌకర్యాలు, తదితర వివరాలను వెల్లడించారు. అదనపు ఎస్పీ రమేష్ ,బీసీ సంక్షేమ అధికారి సంజీవులు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్ ,నల్గొండ తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.అనంతరం ఆయన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహం చేరుకున్న హెచ్ఆర్సీ చైర్ పర్సన్ కు జిల్లా కలెక్టర్ ,ఎస్పీ, ఆర్డీవో, జిల్లా అధికారులు పూల మొక్కలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రాంరెడ్డి

బరంపూర్ కొండపై శ్రీవారిని దర్శించుకున్న రాథోడ్ బాపురావు..

-ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన ఽ=ా పార్టీ జిల్లా అధ్యక్షులు

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 28 : ఆదిలాబాద్ జిల్లా: బోథ్ నియోజకవర్గం తలమడుగు మండలం బరంపూర్ కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రక్షణ సేన ఽ=ా పార్టీ జిల్లా అధ్యక్షులు, బోథ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు చేసి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బరంపూర్ కొండపై వెలసిన శ్రీవారి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుంటూ తమ మొక్కులు చెల్లించుకుంటారు. ప్రశాంతమైన కొండ వాతావరణంలో కొలువైన స్వామివారిని దర్శించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తోంది. శ్రీ రాథోడ్ బాపురావు గారు ఆలయానికి చేరుకున్న సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా పూజలు నిర్వహించి స్వామివారి కృప ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. స్థానికంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయాల అభివృద్ధి భక్తుల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో ఇంద్రవెల్లి సంకల్ప సభ బోథ్ ఇంచార్జ్ శ్రావణి గారు మరియు మండల కన్వీనర్ నిమ్మల గజానంద్ గడుగు పోచ్చన్న శివాజీ తదితరులు పాల్గొన్నారు

20వ వార్డులో వీధి కుక్కల నియంత్రణ చర్యలు

కుక్కల బెడద నివారణకు కౌన్సిలర్ పినమోని గోపాల్ చొరవ

మున్సిపల్ సిబ్బంది సహకారంతో వీధి కుక్కల తరలింపు

(లోకల్ గైడ్ షాద్ నగర్) : షాద్‌నగర్ పట్టణంలోని 20వ వార్డులో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టారు. వార్డు కౌన్సిలర్ పినమోని గోపాల్ చొరవతో మున్సిపల్ సిబ్బంది సహకారంతో కాలనీలో సంచరిస్తున్న వీధి కుక్కలను పట్టించి తరలించారు. వీధి కుక్కల సంచారంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కాలనీల్లో వీధి కుక్కల వల్ల చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ మున్సిపల్ సిబ్బంది సహకారంతో అవసరమైన చర్యలు కొనసాగిస్తామని కౌన్సిలర్ గోపాల్ పేర్కొన్నారు. వీధి కుక్కల సమస్య ఉన్న ప్రాంతాల ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి

బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నాగులపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న అంజయ్య యాదవ్, బైకని శ్రీనివాస్ యాదవ్





(లోకల్ గైడ్ షాద్ నగర్) : ఫరూఖ్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యావంతులు ఆలోచనాత్మకంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గత పాలనకు, ప్రస్తుత పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాలను బేరీజు వేసుకుని సరైన నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి, విద్యతో పాటు వివిధ రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మేలు చేసిందని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, స్థానిక సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు బిశ్వ రామకృష్ణ, రాధాకృష్ణ, నాయకులు యాదయ్య, పోచయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహా, జనార్దన్ గౌడ్, మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, రఘురాం రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, కాటి మల్లేష్ యాదవ్ నాగభూషణం, భరత్, రాజశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జవాజి జంగయ్య మృతి పట్ల

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సంతాపం

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన జవాజి జంగయ్య బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావు శెట్టిపల్లి గ్రామానికి చేరుకుని జంగయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. జంగయ్య మృతి పట్ల వారు విచారం వ్యక్తం చేశారు.

గర్భిణి మహిళ అనుమతి లేకుండా తన ఫోటోతో ఐదు రూపాయలు డొనేట్ చేయండి అంటూ సోషల్ మీడియాలో మోసం.

ఇన్‌స్టాగ్రామ్‌లో మహిళ ఫొటోలతో ఫేక్ అకౌంట్ సృష్టించి డబ్బులు వసూలు చేస్తున్న నిందితుడి అరెస్ట్, రిమాండ్

మహిళ ఫొటోలను అనుమతి లేకుండా వినియోగిస్తూ సోషల్ మీడియాలో వైరల్

సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించిన మావల పోలీసులు

మావలా సీఐ బి డి ప్రేమ్ కుమార్

ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 28 : ఇన్‌స్టాగ్రామ్‌లో మహిళ ఫొటోలను అనుమతి లేకుండా వినియోగిస్తూ, వాటి ద్వారా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న నిందితుడిని మావల పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఆదిలాబాద్‌లోని బాలాజీనగర్‌కు చెందిన ఒక మహిళ 10.09.2026న తన మొబైల్‌లో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూస్తుండగా, తాను గర్భవతిగా ఉన్న సమయంలో దిగిన ఫొటోతో కూడిన వీడియోను గుర్తించింది. ఆ వీడియోలో "ణశీఅఘవ ?5" అనే సందేశంతో పాటు ఽ= కోడ్ ఉండటాన్ని గమనించింది. సంబంధిత ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను పరిశీలించగా, తనకు తెలియని వ్యక్తి తన ఫొటోలు, వీడియోలను వినియోగిస్తున్నట్లు గుర్తించింది. తన ఫొటోలను బహిరంగంగా ప్రచారం చేస్తూ, ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మావల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా జతీ.చీశీ.623/2026, సెక్షన్ 319(2) దీచీూ, 66-జ, 66ఓ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని బంగి త్రినాథ్ (21), ం/శీ దివంగత బంగి హనుమంతరావు, నివాసం: నాగార్జునసాగర్, నల్గొండ జిల్లాగా గుర్తించి అరెస్ట్ చేశారు. పోలీసుల సూచన: మహిళల ఫొటోలు, వ్యక్తిగత సమాచారాన్ని వారి అనుమతి లేకుండా సోషల్ మీడియాలో వినియోగించడం, నకిలీ అకౌంట్ల ద్వారా ఇతరులను మోసం చేయడం చట్టరీత్యా నేరం. ఇలాంటి ఘటనలు ఎదురైతే బాధితులు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి. సైబర్ నేరాలకు గురైన వారు 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

మరణించిన జర్నలిస్టు కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం

-డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్.

లోకల్ గైడ్ అక్టోబర్ 28 : మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామంలో మరణించిన జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడడం అభినందనీయం.. జర్నలిస్టులు సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలి, కష్టకాలంలో ఐక్యంగా ఉండాలి. 1 లక్ష 77 వేల రూపాయల ఆర్థిక సహాయం, గ్రామ ప్రజలు, మిత్రులు, జర్నలిస్టులతో కలిసి కుటుంబ సభ్యులకు అందజేసిన :: డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్. విధి నిర్వహణలో లేదా ఆకస్మికంగా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తోటి జర్నలిస్టులు, గ్రామ ప్రజలు అండగా నిలవడం ఎంతో అభినందనీయమని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. రాజేంద్రప్రసాద్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో గంట్లకుంట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ చింతల ఐలయ్య ఈ మధ్యనే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి గ్రామ ప్రజలు, తోటి జర్నలిస్టులు, మిత్రులు, సంఘాలు, వాట్సాప్ గ్రూపుల సభ్యులు అందరూ కలిసి సేకరించిన రూ. 1,77/- (ఒక లక్షా డెబ్భై ఏడు వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ పాయిలి యాక లక్ష్మి జర్నలిస్టులు, గ్రామస్తులచే బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

1. బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ -- రూ.46,000/- 2. ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ -- రూ.10,500/-3. ూూజ 2007--08 బ్యాచ్ మిత్రులు -- రూ.36,000/- 4. గంట్లకుంట సూపర్ కింగ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు -- రూ.22,500/- 5. పెద్దవంగర జర్నలిస్టులు -- రూ.38,500/- 6. గంట్లకుంట 7వ తరగతి మిత్రులు -- రూ.23,700/-

ఈ సందర్భంగా డిపిఆర్ఓ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని, యువత , ప్రజలు విలువలతో కూడిన మెరుగైన సమాజ స్థాపన కోసం ఉపయోగపడే మంచి వార్తలు సేకరించి ప్రజలకు అందించాలన్నారు, ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలకు విలువలు లేకుండా పోతున్నాయని అలాంటి ఈ రోజులలో మరణించిన జర్నలిస్టు కుటుంబానికి గ్రామ ప్రజలు, మిత్రులు, జర్నలిస్టులు కలిసి సహాయం చేయడం ఎంతో అభినందనీయమని ప్రతి ఒక్కరూ సమాజంలో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లాలోని ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ఈ ఆర్థిక సాయం కొంతైనా ఊరటనిస్తుందని, జర్నలిస్టు సంఘాలు, గ్రామస్థుల ఐక్యత ఇలాంటి సామాజిక కార్యక్రమాల ద్వారా చాటుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అన్ని విధాలా తగిన సహకారం అందిస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు రామ్మూర్తి,సదానందం,బుచ్చన్న, బాలాజీ, సతీష్, రత్నాకర్ రెడ్డి, రాజు, సమ్మయ్య,శ్రీకాంత్, గ్రామస్తులు రాజు, సోమన్న, సతీష్, అశోక్, శ్రీనాథ్, ప్రవీణ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ.

వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు పెంచేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : వరంగల్ -ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గ ఓటరు నమోదు పెంచేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు, ఎస్ఐఆర్ ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్ లో ఉన్న ఫారం 6 ,7,8 దరఖాస్తులను వారంలో పరిష్కరిస్తామని తెలిపారు . సర్ లో భాగంగా ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియ కొనసాగుతున్నదని, వివిధ కారణాల చేత ఓటరు జాబితా నుండి తొలగించబడిన వారు తిరిగి ఓటు హక్కు పొందేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఎస్ ఐ ఆర్ ప్రక్రియలోభాగంగా ప్రముఖుల పేర్లు ఓటరు జాబితాలో లేకుంటే బిఎల్వోలతో పరిశీలించుకుని ఓటరరు గా నమోదు చేయించుకోవాలన్నారు . వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.పట్టభద్రుల నియోజకవర్గంలో నవంబర్ 6 లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలంటే నిబంధనల ప్రకారం దరఖాస్తుదారు 3 సంవత్సరాల క్రితం డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, స్థానికులై ఉండాలని, దరఖాస్తుతో పాటు స్వీయ ధ్రువీకరణతో కూడిన పట్టభద్రుల సర్టిఫికెట్, అవసరమైన ఇతర పత్రాలు సమర్పించాలని పునరుద్ఘాటించారు.అన్ని డిగ్రీ కాలేజీలు,యూనివర్సిటీ లలో అలాగే ఉపాధ్యాయ యూనియన్ల లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఫారం- 18 ను పరిశీలించేందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించామని, ఈ ఆర్వో లాగిన్ లో ఫారం 18 లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు .కొత్త యూనివర్సిటీలు 2011 వరకు యుజిసి కింద రిజిస్టర్ అయి ఉంటే ఆ యూనివర్సిటీ లు జారీ చేసిన డిగ్రీలను అనుమతిస్తామని తెలిపారు . పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటరు నమోదుకు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే ఓటరుగా నమోదు చేసుకోవాలని, లేదంటే చివరి రోజుల్లో సర్వర్ బిజీ వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు.ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ తరపున ముంతాజ్ అలి, టిఆర్ఎస్ తరపున బక్క పిచ్చయ్య , బిజెపి పార్టీ నుండి లింగస్వామి , సిపిఎం తరపున సైదులు, టిడిపి నుండి తేలు అన్నరవి, ఎం ఐ . ఎం . నుండి . హుశం బి ఎస్ పి తరపున రవిశంకర్, ఎన్నికల విభాగం డిటి సందీప్, వంశీ ,తదితరులు హాజరయ్యారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడికి అవగాహన కల్పించాలి

నాయకులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు.

గ్రామాలు, వార్డుల వారీగా బాధ్యతలు తీసుకోవాలి

కల్వకుర్తి పట్టణం, కల్వకుర్తి మండలం, వెల్దండ మండల పరిధిలోని గ్రామాలు, వార్డుల వారీగా నాయకులు బాధ్యతలు తీసుకుని ఓటరు నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. క్షేత్రస్థాయిలో పట్టభద్రులను నేరుగా కలిసి నమోదు విధానం గురించి వివరించాలని, అర్హత ఉన్నవారు ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని అన్నారు.ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతం కావాలంటే నాయకులందరూ సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. పట్టణం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా ప్రోత్స హించాలని కోరారు.ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల భాగస్వామ్యం కీలకంపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవడం ముఖ్యమని గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు నాయకులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్సీ ఇన్‌చార్జి రజిని సాయిచందు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యంతో పాటు కల్వకుర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు దశరథ్ నాయక్, విజిత రెడ్డి, వెల్దండ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాహెద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, కాటన్ మిల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, కౌన్సిలర్ రాములు, మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వర్ పాల్గొన్నారు.అలాగే మాజీ సర్పంచులు జంగయ్య, అంజి నాయక్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జోగయ్య, కొమ్ము శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ హస్మంత్ నాయక్, ఏలికల్ సర్పంచ్ కృష్ణయ్య, తోటపల్లి సర్పంచ్ సత్యనారాయణ, వెంకటాపూర్ సర్పంచ్ రాజు, వేపూర్ సర్పంచ్ నాగరాజు, అజిలాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు శోభ, శేఖర్ రెడ్డి, జ్యోతి నిరంజన్, మాజీ కౌన్సిలర్ తాహిర్ అలీ, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రుక్నుద్దీన్, వార్డు సభ్యులు ముత్యాల నరేష్, కిషోర్, సునీత ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టభద్రులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని నిర్ణయించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

రైళ్లు ఇవ్వకపోతే బస్సుల్లో ఢిల్లీకి వెళ్తాం

ఓటు చోరీ నిరసనకు కల్వకుర్తి నుంచి కాంగ్రెస్ శ్రేణుల భారీ తరలింపు

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం ఆగదు: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: ఓటు చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న మహా నిరసన కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలను భారీగా తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిరసన కార్యక్రమానికి వెళ్లేందుకు రైళ్లు కేటాయించలేదన్న అంశంపై కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, రైళ్లలో వెళ్లే అవకాశం లేకపోతే బస్సుల్లో ఢిల్లీకి చేరుకుంటామని ఆయన స్పష్టం చేశారు. రైళ్లు లేకున్నా ఢిల్లీ పోరాటం ఆగదు ఓటు హక్కు పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటమే లక్ష్యంగా నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసనకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలను తరలించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం గరుడ, వోల్వో బస్సులను సిద్ధం చేసి వందలాది మందిని ఢిల్లీకి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటాన్ని అడ్డుకోవాలని చూస్తే మరింత పట్టుదలతో ముందుకు సాగుతామని అన్నారు. రైళ్లు కేటాయించకపోయినా బస్సుల ద్వారా ఢిల్లీకి చేరుకుని నిరసనలో పాల్గొంటామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ పోరాటంలో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, ఢిల్లీ నిరసనకు వెళ్లేందుకు రైళ్ల కేటాయింపు అంశంపై సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసనకు దిగినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుందని, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ కిందపడ్డారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. నవంబర్ 1న ఢిల్లీలో జరగనున్న నిరసన కార్యక్రమానికి కల్వకుర్తి నుంచి భారీగా తరలివెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు.

ఆమనగల్ పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం

పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో

102 యూనిట్ల రక్తం సేకరణ

అమరవీరుడు హనుమంత్ రెడ్డికి నివాళులు..

రక్తదాతలకు ప్రశంసాపత్రాలు

లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 28: పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు--2026, అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమనగల్ పోలీస్ స్టేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణరెడ్డి, మహేశ్వరం డివిజన్ ఏసీపీ జానకిరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 102 యూనిట్ల రక్తాన్ని సేకరించి రక్తనిధి కేంద్రానికి తరలించారు.

అమరవీరుడు హనుమంత్ రెడ్డికి ఘన నివాళులు

ఆమనగల్ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఉపనిరీక్షకుడిగా విధులు నిర్వహిస్తూ ప్రాణత్యాగం చేసిన స్వర్గీయ హనుమంత్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. పత్య నాయక్, భారత ప్రభుత్వ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యులు, ఏబీవీపీ విద్యార్థులు, యువతతో పాటు ఆమనగల్, కడ్తాల్, వెల్దండ ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: డీసీపీ

ఈ సందర్భంగా డీసీపీ కె. నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు సహకరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మహిళల భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

రక్తదాతలకు ప్రశంసాపత్రాలు

రక్తదానం చేసిన వారిని డీసీపీ నారాయణరెడ్డి, ఏసీపీ జానకిరెడ్డి సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని వారు పేర్కొన్నారు.

శిబిరాన్ని విజయవంతం చేసిన రక్తదాతలు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, యువత, విద్యార్థులు, మీడియా ప్రతినిధులకు ఆమనగల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రజలు విరివిగా పాల్గొని సమాజానికి సేవ చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ రెడ్డి, ఎస్ఐ రాంరెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్.

నారాయణ పేట అక్టోబర్ 28: రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ అన్నారు, బుధవారం మగనూరు మండల కేంద్రంలో పిఎసి ఎస్ దగ్గర అధ్యక్షులు వెంక ట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన వరి కొనుగోలు కేంద్రము ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమము కోసం పని చేస్తుందన్నారు, రైతులు పండించిన పంట లకు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడొద్దని ఉద్దేశ్యం తో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుం దని అన్నారు, ఈ కార్య క్రమం లో పిఎసిఎస్ అధ్య క్షులు కె వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ విజ్జప్ప గౌడ, సిఇఓ కే గోవర్ధన్ రెడ్డి, ఏవో సుద ర్శన్ గౌడ్,సర్పంచ్ తన యుడు దండు సత్యనా రాయణ, ఉపసర్పంచ్ పెద్దింటి రాజు, పిఎసిఎస్ డైరెక్టర్లు సోమశేఖర్ గౌడ్, వెంకట్ రెడ్డి, సిబ్బంది దండు ఆంజనేయులు, వెంకటేష్ రైతులు తదిత రులు పాల్గొన్నారు,

రైస్ మిల్లర్ల బకాయిల వసూలుపై సమీక్ష సమావేశం

వారం రోజుల్లో బకాయిలు చెల్లించాలి.. బకాయిదారులకు తుది అవకాశం

-- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రారెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): రంగారెడ్డి జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బకాయిల వసూలుపై జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రారెడ్డి మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బకాయిదారులైన రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో సీఎంఆర్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బకాయిల వివరాలను పరిశీలించి, వాటి వసూలు ప్రక్రియను వేగవంతం చేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ (కెఎంఎస్) 2014-15 నుంచి ఖరీఫ్ 2024-25 వరకు ధాన్యం సేకరణకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నం.17 ప్రకారం రైస్ మిల్లర్ల నుంచి బకాయిలను వసూలు చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బకాయిల చెల్లింపులు జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో బకాయిలు చెల్లించని ప్రతి రైస్ మిల్లర్‌తో అదనపు కలెక్టర్ మాట్లాడి, వారు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిల వివరాలను సమీక్షించారు. మిల్లర్ల వారీగా బకాయిల పరిస్థితిని పరిశీలించి, చెల్లింపుల్లో జాప్యానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. బకాయిల వసూలును ప్రాధాన్యతగా తీసుకొని, పెండింగ్‌లో ఉన్న మొత్తాలను త్వరితగతిన రాబట్టేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బకాయిల చెల్లింపునకు సంబంధించి రైస్ మిల్లర్లకు తుది అవకాశం కల్పిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. సమావేశం జరిగిన తేదీ నుంచి వారం రోజుల్లోగా పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువును దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు ఎలాంటి జాప్యం చేయకుండా బకాయిల చెల్లింపులను పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా బకాయిలు చెల్లించని రైస్ మిల్లర్లపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి స్పష్టం చేశారు. బకాయిల వసూలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

కరెంట్ షాక్‌తో బర్రె మృతి.

రైతు కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలి

లోకల్ గైడ్,వికారాబాద్,జిల్లా : వికారాబాద్ మండలం సర్పన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం విద్యుత్ షాక్‌తో యాసీన్ ఖాన్‌కు చెందిన రూ.1.20 లక్షల విలువైన బర్రె మృతి చెందింది. వ్యవసాయంతో పాటు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్న రైతుకు ఈ ఘటన తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.బర్రెలను నీటితో శుభ్రం చేసేందుకు కులాల వద్దకు తీసుకెళ్లిన సమయంలో అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో బర్రె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. రోజూ బర్రె ఇచ్చే పాలను విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నానని, ఇప్పుడు బర్రె మృతి చెందడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం అందించాలని, ప్రజాప్రతినిధులు సైతం తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

ప్రభుత్వ ధాన్యం దుర్వి నియోగం ఆరోపణలపై ఈ డి కి ఫిర్యాదు

రూ.3.64 కోట్ల విలువైన ధాన్యం కొరతపై సమగ్ర విచారణ జరపాలి

టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్

నారాయణపేట అక్టోబర్ 28: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని మల్లికార్జున రైస్ మిల్‌కు సంబంధించిన ప్రభుత్వ ధాన్యం నిల్వలలో భారీ కొరత ఏర్పడినట్లు ఎఫ్ ఐ ఆర్ లో పేర్కొన్న అంశాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హైదరాబాద్ జోనల్ కార్యా లయ జాయింట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దామర గిద్ద పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 149/2026తో 15 అక్టోబర్ 2026న నమోదైన ఎఫ్ ఐ ఆర్ వివరాల ప్రకారం, రబీ 2022--23 సీజన్‌కు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో 957. 760 మెట్రిక్ టన్నుల కొరత, అంటే 23,944 బస్తాలకు సమానమైన ధాన్యం లెక్క ల్లో వ్యత్యాసం ఉన్నట్లు పేర్కొన్నారని శ్రీనివాస్ తెలిపారు. ఈ వ్యవహారం లో సుమారు రూ.3,64,84, 564 మేర ఆర్థిక నష్టం జరిగినట్లు ప్రస్తావించారని పేర్కొన్నారు.ఈ ఆరోపణల వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీసేందుకు సంబంధి త ధాన్యం నిల్వల రికార్డు లు, తనిఖీ

నివేదికలు, బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లు, రిజిస్ట్రే షన్ పత్రాలను చట్టప్రకారం పరిశీలించాలని ఈ డిని కోరారు.అలాగే, ఆరోపణ లతో సంబంధం ఉన్న నిధులను ఉపయోగించి కుటుంబ సభ్యులు లేదా ఇతర వ్యక్తుల పేర్లపై ఆస్తులు కొనుగోలు చేశారా, నిధులు బదిలీ చేశారా అనే అంశాలను కూడా ఆధారా ల మేరకు విచారించాలని ఫిర్యాదులో కోరినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం ద్వారా నేరపూరిత ఆదా యం సమకూరినట్లు, మనీ లాండరింగ్‌కు సంబంధిం చిన చట్టపరమైన అంశాలు వర్తిస్తున్నట్లు ఆధారాలు లభిస్తే, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రజాధ నాన్ని కాపాడటం అధికా రుల బాధ్యత అన్నారు. ప్రభుత్వ ధాన్యం రైతుల కష్టానికి, ప్రజాధనానికి సంబంధించిన ఆస్తి అని, ఇలాంటి వ్యవహారాల్లో పారదర్శకమైన విచారణ జరగాలని గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కుటుంబ సంబంధాల ఆధా రంగా కాకుండా, లభించే ఆధారాలు, వర్తించే చట్టాల ప్రకారమే చర్యలు తీసుకో వాలని కోరారు.ఈ ఫిర్యా దుపై సంబంధిత అధికా రులు సమగ్రంగా పరిశీలిం చి, తమ పరిధిలో విచారణ చేపట్టాలని లేదా అవసర మైతే సంబంధిత అధికార సంస్థకు పంపించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రమాద బాధితులను కాపాడితే రూ.25 వేల బహుమతి

రహవీర్' -- పీఎం రహత్ పథకాలపై కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్ : రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'రహవీర్ పీఎం రహత్ పథకాలను జిల్లాలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు . కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఆశిష్ సంగవాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రమాద బాధితులను 'గోల్డెన్ అవర్'లోపు ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి కేంద్ర ప్రభుత్వం తరఫున రూ.25,000 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రూ.1.5 లక్షల వరకు ఉచిత (క్యాష్‌లెస్) వైద్యం అందించే పీఎం రహత్ పథకం అమలులో ఉందని వెల్లడించారు. పథకం ముఖ్య ప్రయోజనాలు ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స ప్రమాదం జరిగిన తేదీ నుండి 7 రోజుల వరకు ఉచిత వైద్యం గరిష్టంగా ?1.5 లక్షల వరకు వైద్య ఖర్చులు భరిస్తారు జాతీయ రహదారులు మాత్రమే కాదు -- ఏ రహదారిపై జరిగిన ప్రమాదానికైనా వర్తింపు లబ్ధిదారులు :రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రతి బాధితుడు పథకం ముఖ్యాంశాలు ప్రమాద బాధితుడికి వెంటనే సహాయం చేసిన వారికి 25,000 ప్రోత్సాహం పోలీసులు లేదా కోర్టుల ఇబ్బందుల భయం అవసరం లేదు సహాయం చేసిన వారి వ్యక్తిగత హక్కులకు చట్టపరమైన రక్షణ ఒక వ్యక్తి సంవత్సరానికి గరిష్టంగా 5 సార్లు బహుమతి పొందవచ్చు లబ్ధిదారులు: ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి చేర్చిన సహాయకుడు ఈ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా, పోలీసు సూపరింటెండెంట్, జిల్లా రవాణా అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)అడిషనల్ కలెక్టర్ విక్టర్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సూరజ్ ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి ఆర్డీవో ప్రభాకర్ ఆర్డీవో రవీందర్ ఆర్టీవో సంతోష్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవంబర్ 3న జాతీయ వాదుల సంగమం విజయవంతం చేయండి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నవంబర్ 3న జాతీయ వాదుల సంగమం విజయవంతం చేయండిఅని ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీల జాతీయవాద పూర్వ విద్యార్థుల కార్యనిర్వాహక సభ్యులు సాగర్ల లింగయ్య అన్నారు.జాతీయ వాద శక్తులన్నీ ఏకతాటిపైకి రావాలని నవంబర్ 3న హైదరాబాదులోని నాగోల్ లో శుభం కన్వెన్షన్ సెంటర్లో జాతీయ వాదుల సంగమం 2026 ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు దేశం సమాజ పరిరక్షణ కోసం జాతీయ వాదులంతా ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఈ జాతీయ వాదుల సంఘం నిర్వహిస్తున్నట్టు ఆయన అన్నారు .ఈ జాతీయ వాదుల సంగమం 2026 కు భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి పూర్వ ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ , బిజెపి కర్ణాటక సహ ఇంచార్జ్ పూర్వ ఏబీవీపీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు

ప్రజల భద్రతే ముఖ్యం..

అర్నాబ్ తుఫాన్‌పై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హెచ్చరిక!

వైరా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

భారీ వర్షాల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలి

కారేపల్లి, అక్టోబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వైరా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హెచ్చరించారు. తుఫాన్ ప్రభావంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబాల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, వాగులు, వంకలు, చెరువులు, లోతట్టు ప్రాంతాల సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే కోరారు. ఈదురుగాలులు వీచే సమయంలో చెట్ల కింద, పాత భవనాల సమీపంలో నిలబడరాదని, విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ వ్యవసాయ పనుల్లో అప్రమత్తంగా ఉండాలని, పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని తెలిపారు. చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి విషయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల ప్రాణాలు, భద్రతే తనకు అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అధికారుల సూచనలు పాటించాలని, తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని వైరా నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఆల్ఫోర్స్ విద్యార్థులు

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 28 (లోకల్ గైడ్) : విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అవగాహన కల్పించాలని ఉద్దేశంతో విద్యార్థులను రైల్వే స్టేషన్ సందర్శనకు తీసుకెళ్లినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలకు చెందిన నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు స్థానిక రైల్వే స్టేషన్ ను సందర్శించారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. అందులో భాగంగానే విద్యార్థులను రైల్వే స్టేషన్ సందర్శన కోసం తీసుకెళ్లడం జరిగిందన్నారు. రైళ్ల రాకపోకలు, ప్రయాణికులకు అందించే సేవలు, రైల్వే సిబ్బంది నిర్వహించే విధుల పట్ల అవగాహన పెంచామని తెలిపారు. ఇటువంటి విద్యా పర్యటనల ద్వారా విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. నిత్యజీవితంలో ఉపయోగపడే అంశాలపై అవగా అవగాహన పెరుగుతుందన్నారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా రైల్వే స్టేషన్ లోని వివిధ విభాగాలను పరిశీలిస్తూ, పలు విషయాలను తెలుసుకున్నారని విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడమే ఈ కార్యక్రమము ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చారకపల్లి రెండ్డి

పేట డిపోలో దివ్యాంగుల బస్ పాస్ మేళా

నారాయణపేటఅక్టోబర్ 28 : నారాయణపేట ఆర్టీసీ డిపో లోబుధవారం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు, ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్ పాస్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో 20 బస్ ప పాసులకు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,నారాయణ పేట డిపో మేనేజర్ వై యాకన్న, హాజరయ్యారు,ఈ సంద ర్భంగా,కావలి నర్సిములు మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చునే విధంగా, కండక్టర్, డ్రైవర్లకు,తగు సలహాలు సూచనలు ఇవ్వాలని సంఘం ఆధ్వర్యంలో వినతిప త్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బస్ పాస్ కంట్రోలర్ (ఏ డి ని)దేవుజ, బస్ పాస్ సెక్షన్ ఇంచార్జి పకిరప్ప, నారాయణ పేట జిల్లాలోని, వివిధ మండలా లలోని, గ్రామాల దివ్యాం గులు,ప్రవీణ్ కుమార్, రాజు మోహన్,ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'

నారాయణపేట అక్టోబర్ 27 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా బుధవారం నాటికి 119 వరోజులకు చేరింది.క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ అన్నదానం స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ శిక్షణ కేంద్రం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు.

రాజేంద్ర నగర్ : బీసీ ఎస్సీ ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చైతన్య వేదిక అధ్యక్షురాలు కే. సుజాత ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయసు గల నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ ఫ్యాషన్ డిజైనింగ్ లో మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనుభులైన శిక్షకులచే ఈ శిక్షణ ఇవ్వనున్నారని వెల్లడించారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే శిక్షణ తరగతుల్లో ఆసక్తి గల నిరుద్యోగ మహిళలు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులను కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ లోని బీసీ ఎస్టీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం సమీపంలో గల కార్యాలయంలో నిర్వహిస్తారన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 984 8386491, 7842437240 లలో సంప్రదించాలని ఆమె సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టి చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఉచితంగా నిరుద్యోగ మహిళలకు అందించే వి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సుల్తానాబాద్‌లో ఘనంగా పీఎం శ్రీ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

పెద్దపెల్లి జిల్లా అక్టోబర్ 28 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా బాలురకు కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమరిశెట్టి తిరుపతి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వేల్పుల సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ శోభారాణి, పేట రాష్ట్ర బాధ్యులు కొమురోజు శ్రీనివాస్, డాక్టర్ రవి సుల్తానాబాద్ జోనల్ కార్యదర్శి ప్రణయ్ జావేద్ కుమార్ తదితరులు హాజరయ్యారు.అలాగే కిషోర్, విష్ణు, సంధ్య, శ్రీవాణి, సదయ్య, వెంకటేష్ దొడ్ల దేవేందర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని పోటీల నిర్వహణలో సహకరించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఆమనగల్లు ఆశ్రమ పాఠశాల
విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలి

లోకల్ గైడ్ ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సునీత ప్రశాంత్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు హేలిమ బేగంతో కలిసి విద్యార్థినులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, అవసరమైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా ఏకరూప దుస్తులను అందజేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థిని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ విద్యలో రాణించాలని ఆకాంక్షించారు ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

రైతుల సంక్షేమమే లక్ష్యంగా సూపర్ ఎల్‌నినో పరిస్థితులను

ఎదుర్కొనేందుకు సమష్టిగా కార్యాచరణ చేపట్టాలి
యాసంగిలో వరి పంటను నివారించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
రానున్న ఏడాది పాటు అన్ని ఆవాసాలకు నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా ముందస్తు ప్రణాళిక
ప్రతి ప్రజాప్రతినిధి తన ఇంటిపై సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఆదర్శంగా నిలవాలి
రాష్ట్ర ఐటీ ఉ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 28 (లోకల్ గైడ్) : రైతుల సంక్షేమమే లక్ష్యంగా సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమష్టిగా కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డీసీపీ రాంరెడ్డితో కలిసి ఎల్‌నినో పరిస్థితుల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష నిర్వహించారు.వర్షపాతం, భూగర్భ జలాలు, వ్యవసాయం, నీటిపారుదల, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, విద్యుత్ సరఫరా, ప్రజాపంపిణీ వ్యవస్థ, ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలను రక్షించేందుకు ప్రభుత్వం సమన్వయంతో కృషి చేసి, నీటిపారుదల శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎస్సారెస్పీతో పాటు ఇతర ప్రాజెక్టుల్లోనూ పంటలకు నీరు విడుదల చేసే పరిస్థితి లేదని, భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో భూగర్భ జలాల లభ్యత మరింత క్షీణించే ప్రమాదం ఉన్నందున, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విధానాల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. యాసంగి సీజన్‌లో వరి సాగును నివారించి, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో తక్కువ నీటి వినియోగంతో సాగు చేసే పంటల నమూనాలను అధ్యయనం చేసి, జిల్లాలోని వాతావరణం, నేలలు, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని సూచించారు. సాంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, నూనె గింజలు, తక్కువ కాలపరిమితి గల పంటలను ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ అధికారులు వినూత్న ఆలోచనలతో రైతులకు ఉపయోగపడే పరిష్కారాలను సూచించాలని, ఈ విధానం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచేలా కార్యాచరణ ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.ప్రతి ఆవాసానికి తాగునీరు.. నీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన రానున్న ఏడాది పాటు జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి ఆవాసానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల్లో నీటిని పొదుపుగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాహనాల శుభ్రత, తోటల పెంపకం తదితర అవసరాలకు తాగునీటిని వృథా చేయకుండా నీటి పొదుపు సూత్రాలను ప్రజలకు వివరించాలని సూచించారు.సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేయాలి విద్యుత్ అవసరాలను సమర్థంగా నిర్వహించేందుకు తక్షణమే చేపట్టాల్సిన చర్యలపై అధికారులు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద గృహాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటును విస్తృతంగా ప్రోత్సహించాలన్నారు.ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఇతర ప్రజా నాయకులు ముందుగా తమ ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ పథకం ద్వారా అర్హతను బట్టి అందుబాటులో ఉన్న సబ్సిడీ ప్రయోజనాలను ప్రజలకు వివరించి, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి ప్రజాప్రతినిధి ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని, సౌర విద్యుత్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. రైతులకు మద్దతు ధర అందేలా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. దాదాపు 90 శాతం ధాన్యం ప్రైవేటు మార్కెట్‌కు వెళ్తున్న నేపథ్యంలో, సహకార సంఘాలు, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు కమీషన్లు రావనే ఉద్దేశంతో రైతులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరించరాదన్నారు. ప్రైవేటు మార్కెట్‌లో మద్దతు ధర కంటే తక్కువ ధర లభించే పరిస్థితి ఉన్నప్పుడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు మద్దతు ధర అందేలా కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వరి సాగును ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదని, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతోందని, ప్రస్తుతం రోజుకు 12 గంటల పాటు విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు.బోరుబావుల్లో నీరు అందుబాటులో ఉన్న రైతులు వరికి బదులుగా మొక్కజొన్న సాగు చేస్తే, వరికి అవసరమయ్యే నీటితో పోలిస్తే అదే నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. శనగ పంటకు ఒక తడి సరిపోతుందని, మొక్కజొన్న కూడా మంచి దిగుబడులు అందించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అంశాలను వ్యవసాయ అధికారులు రైతులకు వివరించి, పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకునేలా మార్గనిర్దేశం చేయాలన్నారు.రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సారెస్పీ నుంచి పంటలకు నీరు అందించే పరిస్థితి లేనందున, భూగర్భ జలాలపై ఆధారపడి వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో నీటి కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని తెలిపారు. కొంతమంది కుమ్మక్కై ధరలను తగ్గించే ప్రయత్నం చేస్తున్న పరిస్థితుల్లో, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయనే విషయం రైతులకు తెలిసేలా ప్రచారం చేయాలని సూచించారు. తద్వారా ప్రైవేటు మార్కెట్‌లోనూ ధాన్యానికి మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జూన్ నుంచి అక్టోబర్ వరకు నమోదైన మొత్తం వర్షపాతం 863 మిల్లీమీటర్లుగా ఉందని, సాధారణ వర్షపాతంతో పోలిస్తే ఎనిమిది శాతం లోటు ఉన్నప్పటికీ ప్రస్తుతం తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.జూలైలో సాధారణం కంటే 42 శాతం అధిక వర్షపాతం నమోదవగా, ఆగస్టులో 51 శాతం లోటు నమోదైందన్నారు. అక్టోబర్ నెలలో జిల్లాలోని 14 మండలాల్లో సాధారణంగా 75.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు ఒక్క మిల్లీమీటరు వర్షం కూడా నమోదు కాలేదని వివరించారు.వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో జిల్లాలో సగటు భూగర్భ జలమట్టం 5.31 మీటర్లకు పడిపోయిందని, గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే 1.41 మీటర్ల లోతుకు చేరిందన్నారు. ఎలిగేడు, పెద్దపల్లి, అంతర్గాం, శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లో రెండు మీటర్లకు పైగా భూగర్భ జలమట్టం తగ్గిందని పేర్కొన్నారు.నీటి కొరత నేపథ్యంలో 2026--27 యాసంగి సీజన్‌లో జిల్లాలో సుమారు 1,53,586 ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం ఉందని, దాదాపు 90,015 ఎకరాలు బీడుగా ఉండే పరిస్థితి ఉందని కలెక్టర్ తెలిపారు. నీటి వినియోగం అధికంగా ఉండే వరి సాగును తగ్గించి, తక్కువ కాలపరిమితి గల పంటలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని 1,490 ఎకరాలకు పెంచేలా సూక్ష్మసేద్యం, మల్చింగ్ విధానాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఖరీఫ్ సీజన్‌లో ఎస్సారెస్పీ ఆయకట్టులోని 14 మండలాల్లో 2,12,036 ఎకరాలకు, అంటే సుమారు 60 శాతం ఆయకట్టుకు నీటిని అందించామని వివరించారు. చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా క్రాస్ రెగ్యులేటర్లను నిరంతరం తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. తాగు నీటి సరఫరాకు పటిష్ట ఏర్పాట్లుమిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాకు అవసరమైన నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్‌లో 17.62 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, జిల్లాకు ఏడాదికి 1.85 టీఎంసీల నీరు అవసరమవుతుందని వివరించారు. ఈ నిల్వలతో సుమారు 285 రోజుల పాటు బల్క్ నీటి సరఫరాకు అవకాశం ఉందన్నారు. జిల్లాలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలతో పాటు 373 గ్రామీణ ఆవాసాల్లో 353 ఆవాసాల్లో తాగునీటి సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఓదేడు, దర్యాపూర్, వెంకటేశ్వరపల్లి తదితర ప్రాంతాల్లో పైపులైన్ లీకేజీలను పర్యవేక్షిస్తూ, ధర్మారం మండలంలో అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా వి.బి.-జి రామ్ జీ పథకం కింద వార్షిక వ్యక్తిగత పనిదినాల లక్ష్యంలో 72.05 శాతం సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వలను పెంచేందుకు ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతల నిర్మాణ పనులు చేపడుతున్నామని, వేసవి ప్రారంభమయ్యేలోపు ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధి హామీ పథకం కింద 125 రోజుల పని పూర్తయిన తర్వాత కూడా ఉపాధి కల్పనకు సంబంధించి అందుబాటులో ఉన్న నిబంధనలు, అవకాశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామాల్లో గుర్తించిన నీటి సంరక్షణ పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ వినియోగదారులకు రోజుకు సగటున 12 గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా జరుగుతోందని కలెక్టర్ వివరించారు. యాసంగి సీజన్‌లో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున, సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సుగ్లాంపల్లి, కమాన్‌పూర్, ధర్మారం ప్రాంతాల్లో మంజూరైన 132 కేవీ విద్యుత్ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.38.48 కోట్ల వ్యయంతో 298 భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, వీటిని 2027 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 2026--27 ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల సీజన్ నవంబర్ రెండో వారంలో ప్రారంభం కానుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 311 కొనుగోలు కేంద్రాల ద్వారా 2,75,316 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.కొనుగోలు కేంద్రాలకు అవసరమైన టార్పాలిన్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగుల సమీకరణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని గోదాముల మొత్తం నిల్వ సామర్థ్యం 5,17,700 మెట్రిక్ టన్నులు కాగా, ప్రస్తుతం అవన్నీ పూర్తిగా నిండిపోయాయని తెలిపారు. మిల్లర్ల వద్ద ఇంకా 2.84 లక్షల మెట్రిక్ టన్నుల కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వ ఉండటంతో గోదాముల్లో స్థలం కొరత ఏర్పడుతోందన్నారు. ధాన్యం సేకరణ ప్రారంభమయ్యేలోపు నిల్వ స్థలాలను ఖరారు చేసి, గోదాముల్లో స్థలం అందుబాటులోకి వచ్చేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అవసరమైన పరిస్థితుల్లో ప్రాజెక్టుల డెడ్ స్టోరేజీ నుంచి కూడా తాగునీటిని తరలించేందుకు వీలుగా అవసరమైన వ్యవస్థలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలని, ప్రస్తుత నీటి నిల్వలను పొదుపుగా వినియోగించుకుంటూ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం 2026-27 వానకాలం వరి పంటకు మద్దతు ధర, 7 సన్న రకాలకు క్వింటాలకు 500 అదనంగా చెల్లింపు , సీతమ్మలోది ట్రిక్కింగ్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, మున్సిపాలిటీ చైర్మన్లు నూగిళ్ళ మల్లయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్లు, సింగల్ విండో చెర్మన్లు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణమండల వ్యాధుల నివారణకు ఉమ్మడి కృషి అవశ్యం..
డాక్టర్ ఫర్హాన్ అహ్మద్

వాతావరణ మార్పులతో పెరుగుతున్న డెంగ్యూ ముప్పుపై గీతం సెమినార్

పఠాన్ చేరు, అక్టోబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నిర్లక్ష్యం చేయబడిన ఉష్ణమండల వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తలు, సామాజిక పరిశోధకులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, జీవశాస్త్రాల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫర్హాన్ అహ్మద్ అన్నారు. హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్ఎస్) సంస్థాగత పరిశోధన కమిటీ ఆధ్వర్యంలో పరిశోధన సదస్సుల శ్రేణిలో భాగంగా ఎనిమిదవ సెమినార్‌ను బుధవారం నిర్వహించారు. 'వేడెక్కుతున్న ప్రపంచం కోసం వ్యాక్సిన్ల రూపకల్పన: డెంగ్యూపై పోరాటంలో విజ్ఞానం, సమానత్వం, విధానం' అనే అంశంపై ఈ సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఫర్హాన్ అహ్మద్ మాట్లాడుతూ.. డెంగ్యూ వ్యాప్తిపై వాతావరణ మార్పులు, పర్యావరణ పరిస్థితుల ప్రభావాన్ని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా డెంగ్యూ ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో సమర్థవంతమైన వ్యాక్సిన్‌ల రూపకల్పనపై తమ ప్రయోగశాలలో జరుగుతున్న పరిశోధనలను వివరించారు. తమ పరిశోధన ప్రస్తుతం ప్రాథమిక, ప్రీ-క్లినికల్ దశల్లో ఉన్నప్పటికీ, భద్రత, సమర్థతకు సంబంధించిన సవాళ్లను అధిగమించేలా మరింత మెరుగైన వ్యాక్సిన్ రూపకల్పనకు పరిశోధనలు దోహదపడుతున్నాయని తెలిపారు. అనంతరం పలువురు అధ్యాపకులు చర్చలో పాల్గొని పలు అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. డాక్టర్ ఫర్హాన్ అహ్మద్ పరిశోధనా నైపుణ్యాన్ని, అంశాన్ని స్పష్టంగా వివరించిన తీరును వారు ప్రశంసించారు.

ఓట్లను కాపాడుకోవడమే ప్రజాస్వామ్య పరిరక్షణ

రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు..గాలి అనిల్ కుమార్

నవంబర్ 1న 'ఓట్ బచావో-దేశ్ బచావో' ప్రచార యజ్ఞంలో పాల్గొనాలి

కామారెడ్డి, అక్టోబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 'ఓట్ బచావో-దేశ్ బచావో అభియాన్' కార్యాచరణ సంబంధించి ముఖ్య నాయకుల సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ము